


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 215, పేజీలు - 08
ఆదివారం, జనవరి 18, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD






# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**త్రిపుల్ ఐటీ శంకుస్థాపన సభలో సీఎం రేవంత్ రెడ్డి**

- 25 ఏళ్లు కష్టపడి చదివితే 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చన్న సీఎం
- తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని వెల్లడి
- తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందన్న ముఖ్యమంత్రి
- విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహబూబ్ నగర్ జిల్లా విద్యాహబ్‌గా మారుతోందని, పేదరికం నుండి బయటపడటానికి విద్య ఒక్కటే సరైన మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లాలో ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. బూర్గుల రామకృష్ణారావు తర్వాత 75 ఏళ్లకు ఈ జిల్లాకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం




తనకు దక్కిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాకు సాగునీటి ప్రాజెక్టులతో పాటు అత్యున్నత విద్యాసంస్థలను

2లో..

## బీహార్‌లో గెలిచాం.. బెంగాల్‌కు సమయం ఆసన్నమైంది

**- బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్న మోదీ**



**కోల్కతా (ప్రశ్న న్యూస్)** బీహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక పశ్చిమ బెంగాల్‌కు సమయం ఆసన్నమైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. బెంగాల్ పర్యటనలో భాగంగా మాల్దాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమతా బెనర్జీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం కొల్లగొడుతోందని మోదీ ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి హింస, బుజ్జగింపు రాజకీయాలు కావాలని ఆయన విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రానికి అసలైన సవాల్ చొరబాటుదారులేనని మోదీ పేర్కొన్నారు. చొరబాట్లను అరికట్టడంలో తృణమూల్ ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. మాల్దా, ముర్షీదాబాద్

2లో..

## బీఆర్ఎస్ పార్టీ ముక్కలవడం ఖాయం

**- ప్రజల విశ్వాసాన్ని బీఆర్ఎస్ కోల్పోయిందన్న రాంచందర్ రావు**

2లో..



# మహిళలకే పుర పాలన

**- మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపాలిటీల చైర్‌పర్సన్ల పదవులకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం శనివారం అధికారికంగా ఖరారు చేసింది. మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ శ్రీదేవి ఈ మేరకు వివరాలను వెల్లడించారు. సామాజిక సమీకరణాలు, జనాభా ప్రాతిపదికన ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లను ముందుగా నిర్ణయించి అనంతరం లాటరీ పద్ధతిలో మహిళలకు, బీసీలకు స్థానాలను కేటాయించారు.

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పుర పాలనకు కీలకమైన కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయింది. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి అధికారికంగా ప్రకటించారు. రిజర్వేషన్ల ఖరారుతో రాష్ట్రవ్యాప్తంగా పట్టణ రాజకీయాలు కొత్త మలుపు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మీడియాతో మాట్లాడిన శ్రీదేవి మొత్తం 121 మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లను సామాజిక



సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని ఖరారు చేసినట్లు తెలిపారు. ఇందులో 5 స్థానాలు ఎస్టీలకు, 17 ఎస్సీలకు, 38 బీసీలకు కేటాయించినట్లు వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ల అమలుతో

2లో..

## గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీ

**కాకినాడలో ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన**

- రాష్ట్రానికి ఈ ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ అవుతుందన్న సీఎం చంద్రబాబు
- ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమగా రూపకల్పన
- 2027 జూన్ నాటికి ప్రాజెక్టు తొలి దశ ఉత్పత్తి ప్రారంభం
- రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రకటన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో సరికొత్త చరిత్రకు వేదికగా నిలిచిన కాకినాడ ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. యంత్రాల బిగింపు ప్రక్రియను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. గతంలో మూతపడిన నాగార్జున ఫెర్టిలైజర్స్ స్థానంలో, అత్యాధునిక సాంకేతికతతో ఈ సరికొత్త పర్యావరణ హిత పరిశ్రమ రూపుదిద్దుకుంటోంది. ఈ మెగా ప్రాజెక్టు వల్ల కాకినాడ పోర్టు భవిష్యత్తులో గ్లోబల్ గ్రీన్ గేట్‌వేగా మారబోతోంది.

### గ్రీన్ ఎనర్జీలో సౌదీ అరేబియా .. ఏపీ !

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు విజన్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీలో సౌదీ అరేబియా గా మార్చడమే తన లక్ష్యమని ప్రకటించారు. 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టు, కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని, ఇది క్లైమేట్

2లో..

## ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో సంచలనం

**- విజయసాయిరెడ్డికి ఈడీ నోటీసులు**

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలను షేక్ చేసిన లిక్కర్ స్కామ్ మరో మలుపు తిరిగింది. విచారణకు రావాలని మాజీ వైసీపీ లీడర్ విజయసాయి రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22న విచారణకు రావాలని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్న 2019 నుంచి 2024 మధ్య అమలు చేసిన మద్యం విధానంలో అనేక అక్రమాలు జరిగాయని కూటమి

2లో..



## నల్గొండకు కార్పొరేషన్ హెూదా

**- అభివృద్ధికి సర్కారు భారీ ప్లాన్**

**- సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నల్గొండ పట్టణాన్ని మున్సిపల్ కార్పొరేషన్‌గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆ ప్రాంత అభివృద్ధిలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఈ చారిత్రాత్మక ప్రకటనపై స్థానిక ప్రజల తరఫున మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. నల్గొండను కేవలం కార్పొరేషన్‌గా మార్చడమే కాకుండా.. రాబోయే రోజుల్లో దీనిని

2లో..



## తెలంగాణలో మరో కొత్త పథకం

**- అర్హులు, అనర్హులు వీరే**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కేరళ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతున్న పద్ధతిని స్ఫూర్తిగా తీసుకుని, రాష్ట్రంలోని అత్యంత పేదలను గుర్తించే బాధ్యతను గ్రామీణాభివృద్ధి శాఖకు

2లో..

## దేశానికి ఉగ్ర ముప్పు

**దాడులకు ఖలిస్థానీ, బంగ్లాదేశ్ ఉగ్రవాద సంస్థలు స్కెచ్?**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీ నిశ్శబ్దంగా ఉంది కానీ ఆ నిశ్శబ్దం వెనక ఉత్కంఠ దాగుంది. రిపబ్లిక్ డేకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండగా, దేశ భద్రతా వ్యవస్థ ఒక్కసారిగా అలర్ట్ మోడ్లోకి వెళ్లింది. ఇంటెలిజెన్స్ వర్గాల టేబుళ్ల మీదికి వచ్చిన ఒక రిపోర్ట్ అధికారుల్లో హై టెన్షన్ నెలకునేలా చేశాయి. రిపబ్లిక్ డే వేడుకలకు ముందు దేశవ్యాప్తంగా భద్రతా వ్యవస్థ అలర్ట్ అయింది. ఇంటెలిజెన్స్ వర్గాలు అందించిన కీలక సమాచారం మేరకు, బంగ్లాదేశ్‌కు చెందిన ఉగ్రవాద నెట్‌వర్క్‌లు, ఖలిస్తానీ తీవ్రవాద సంస్థలు కలిసి భారత్‌లో దాడులకు కుట్ర పన్నుతున్నట్టు హెచ్చరికలు వెలువడ్డాయి. ముఖ్యంగా ఢిల్లీతో

2లో..

## నగరం అస్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే నిరసన తెలిపే హక్కులేదా

**- రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుగ్లక్ పనులు చేస్తోందని కేటీఆర్ విమర్శ**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే ఉపేక్షించేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'సేవ్ సికింద్రాబాద్ణ ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు శాంతి ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారని మండిపడ్డారు. నగర అస్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే

2లో..



## ఇండిగో సంస్థకు భారీ జరిమానా విధించిన డీజీసీఏ

**- గత డిసెంబర్‌లో వేలాది విమానాలు రద్దు, ఆలస్యం కావడమే కారణం**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రముఖ ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగోపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) రూ.22.20 కోట్ల భారీ జరిమానా విధించింది. గత ఏడాది డిసెంబర్‌లో వేలాది విమానాలను రద్దు చేయడం, ఆలస్యం చేయడంతో దేశవ్యాప్తంగా మూడు లక్షల మందికి పైగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటనపై ఈ కఠిన చర్యలు తీసుకుంది. కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో డీజీసీఏ

2లో..



ప్రజాప్రశ్న

హైదరాబాద్ ఆదివారం 18, జనవరి 2026

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఒక మారుమూల పల్లె నుంచి వచ్చిన తాను, కనీసం మంత్రి కూడా కాకుండానే అందరి సహకారంతో 17 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నానని పట్టుదల, కష్టపడే తత్వం ఉంటే ఎవరైనా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పేదలకు పంచడానికి ఇప్పుడు భూమి లేని పరిస్థితి ఉందని, అందుకే భూమి కంటే విలువైన విద్యను పేద బిడ్డలకు అందించడమే తన ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, సివిల్స్‌కు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని వెల్లడించారు. ఏడాది కాలంలోనే ట్రిపుల్ ఐటీ భవనాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని హామీ ఇస్తూ కేవలం చదువు మాత్రమే కాకుండా భాషను మెరుగుపరుచుకోవాలని, నిబద్ధత లేని చదువు జీవితానికి ఉపయోగపడదని విద్యార్థులకు హితబోధ చేశారు. ఎంత ఎదిగినా తల్లిదండ్రులను గౌరవించడం మర్చిపోవద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ తన బాల్యం, చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. సమాజంలో గౌరవం పెరగాలన్నా, సమస్యలకు పరిష్కారం దొరకాలన్నా చదువు మీదనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది అని వారితో ముచ్చటించారు. ఒక మారుమూల గ్రామం నుండి వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం తమకు ఎంతో స్ఫూర్తినిస్తోందని విద్యార్థులు అనగా, మీరు కూడా లక్ష్యాలను నిర్దేశించుకుని శ్రమిస్తే అత్యున్నత పదవులను అధిరోహిస్తారని వారిలో ధైర్యాన్ని నింపారు. మహబూబ్ నగర్ జిల్లాలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు అనేది ఈ ప్రాంత విద్యా ముఖచిత్రాన్ని మార్చే గొప్ప నిర్ణయమని విశ్లేషకులు భావిస్తున్నారు. పాలమూరు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు విద్యా సంస్థలను జిల్లాకు తీసుకురావడంలో రేవంత్ రెడ్డి విజయవంతమయ్యారని సభకు హాజరైన జనం హర్షం వ్యక్తం చేశారు. విద్యా మన సమస్యలకు పరిష్కారం చూపుతుందన్న సీఎం మాటలు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను రేకెత్తించాయి.

## బీహార్‌లో గెలిచాం.. బెంగాల్‌కు సమయం ఆసన్నమైంది

వంటి ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగడానికి చొరబాట్లే కారణమని ఆయన ఆరోపించారు. బెంగాల్ రాష్ట్రానికి వరద సహాయ నిధులను కేంద్రం 40 సార్లు అందించినా, ఆ నిధులు అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చే బీజేపీ ప్రభుత్వం ఇక్కడ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నారని ఆయన అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ముక్కలవడం ఖాయం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చూపిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు ఐదు వేల సర్పంచ్ స్థానాల్లో పోటీ చేశామని, గతంతో పోలిస్తే బీజేపీ గెలుపు సంఖ్య పెరిగిందని చెప్పారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలపడుతోందనేందుకు స్పష్టమైన నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆ పార్టీ ముక్కలవడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు గుప్పిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల రాజకీయాలకు పరిమితమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతోందని, అయినా కాంగ్రెస్ కేంద్ర పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

# మహిళలకే పుర పాలన

స్థానిక పాలనలో మహిళల పాత్ర మరింత బలపడుతుందని ఆమె స్పష్టం చేశారు. కార్పొరేషన్ల వారీగా చూస్తే.. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎస్టీ జనరల్‌కు కేటాయించగా, రామగుండం కార్పొరేషన్‌ను ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ చేశారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ బీసీ మహిళలకు దక్కగా, మంచిర్యాల, కరీంనగర్ కార్పొరేషన్లు బీసీ జనరల్ కేటగిరీలోకి వెళ్లాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు చెందిన జీహెచ్ఎంసీ మేయర్ పదవిని మహిళా జనరల్‌గా ప్రకటించారు. ఇది రాజకీయ వర్గాల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.

### మహిళా నాయకత్వం మరింత బలోపేతం

అలాగే గ్రేటర్ వరంగల్‌ను జనరల్ కేటగిరీకి కేటాయించగా, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్ కార్పొరేషన్లను మహిళా జనరల్ రిజర్వేషన్‌లో చేర్చారు. ఈ నిర్ణయాలతో ఆయా నగరాల్లో మహిళా నాయకత్వం మరింత బలోపేతం కానుందని పరిశీలకులు భావిస్తున్నారు.

### కొత్త వారికి అవకాశం

రిజర్వేషన్ల ఖరారుతో ఇప్పుడు రాజకీయ పార్టీల దృష్టి అభ్యర్థుల ఎంపికపై పడింది. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ ఎక్కువగా ఉండటంతో కొత్త ముఖాలకు అవకాశం లభించే పరిస్థితి ఏర్పడింది. మరోవైపు సామాజిక వర్గాల వారీగా సముచిత ప్రాతినిధ్యం కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యం ఈ రిజర్వేషన్లలో స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తానికి తెలంగాణ పట్టణ పాలనలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. రిజర్వేషన్ల ప్రకటనతో మేయర్, ఛైర్‌పర్సన్ పదవుల కోసం రాజకీయ సమీకరణలు వేగం పుంజుకోనున్నాయి. రాబోయే ఎన్నికల్లో ఈ నిర్ణయాల ప్రభావం స్పష్టంగా కనిపించనుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

# గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీ

చేంజ్ పోరాటంలో ఏపీ వేసిన చారిత్రాత్మక అడుగు అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ కాకినాడలో రావడం మనందరికీ గర్వకారణమని, ఇక్కడి నుంచి జర్మనీ, జపాన్ వంటి అగ్రదేశాలకు ఇంధనాన్ని ఎగుమతి చేస్తామని వెల్లడించారు.

### పెట్టుబడిదారులకు పవన్ భరోసా

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో పర్యావరణ పరిరక్షణతో కూడిన అభివృద్ధిని సమర్థించారు. అభివృద్ధి అంటే కేవలం కాంక్రీట్ కట్టడాలు కాదని, ప్రకృతిని కాపాడుకుంటూ మానవ జీవితాలను మెరుగుపరచడమే అని ఆయన పేర్కొన్నారు. ఏఎం గ్రీన్ సంస్థ క్లీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడం ద్వారా భూతాపాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. కాకినాడ పోర్టు సమీపంలో ఈ ప్లాంట్ ఉండటం వల్ల లాజిస్టిక్స్ పరంగా ఎంతో లాభమని, ఇది స్థానిక యువతకు అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొండంత అండగా ఉంటుందని, రాయితీలు మాత్రమే కాకుండా సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పిస్తామని పారిశ్రామికవేత్తలకు ఆయన భరోసా ఇచ్చారు.

### వేల ఉద్యోగాలు - లక్షల కోట్ల సంపద

ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా మరియు , పరోక్షంగా సుమారు 8,000 మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. 2030 నాటికి ఏటా 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేయడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. దీనికి అవసరమైన విద్యుత్తు కోసం రాష్ట్రవ్యాప్తంగా 7.5 గిగావాట్ల సోలార్, విండ్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు కాబోతున్నాయి. ఈ పారిశ్రామిక విప్లవం ద్వారా కేవలం కాకినాడకే కాకుండా, అనుబంధ రంగాలైన రవాణా, గోడౌన్లు , నైపుణ్యాభివృద్ధిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువతకు మేలు జరుగుతుందని ఇద్దరు నేతలు స్పష్టం చేశారు. సభకు ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ఏఎం గ్రీన్ సంస్థకు చెందిన అత్యాధునిక యంత్రపరికరాల బిగింపు పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నమూనాను, టెక్నాలజీని ఇంజనీర్లు వారికి వివరించారు. సింగపూర్, మలేషియా , యూఏఈకి చెందిన దిగ్గజ సంస్థలు ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉన్నాయి. ఏపీ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ స్టేట్ అని చెప్పడానికి ఈ వేగవంతమైన పురోగతే నిదర్శనమని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## నగరం అస్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే నిరసన తెలిపే హక్కులేదా

ప్రజలకు నిరసన తెలిపే హక్కు లేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుగ్లక్ పనులు చేస్తోందని విమర్శించారు. సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాలకు శతాబ్దాల చరిత్ర ఉందని అన్నారు. ఈ రెండు నగరాలు రెండు కళ్లు వంటివని, అలాంటిది వాటి ఐడెంటిటీని తొలగించాలని ముఖ్యమంత్రి చూస్తున్నారని ఆరోపించారు.

అరెస్టులు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. కోర్టుకు వెళ్లి న్యాయం కోసం పోరాడతామని అన్నారు. రిపబ్లిక్ డేకు పది రోజుల ముందు తెలంగాణలో హక్కుల ఖూనీ జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతున్న రాహుల్ గాంధీకి తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుండటం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సికింద్రాబాద్ బిడ్డలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సికింద్రాబాద్‌ను జిల్లాగా చేసే ఆలోచన చేస్తామని అన్నారు.

# నల్గొండకు కార్పొరేషన్ హోదా

'సూపర్ స్మార్ట్ సిటీ'గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పుకొచ్చారు.

### కార్పొరేషన్ హోదాతో కలిగే ప్రయోజనాలు

నల్గొండకు కార్పొరేషన్ హోదా లభించడం వల్ల పరిపాలనలో సమూల మార్పులు రానున్నాయి. ఇప్పటి వరకు మున్సిపాలిటీగా ఉన్నప్పుడు నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వంపైనే ఎక్కువగా ఆధారపడాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు కార్పొరేషన్ కావడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుండి నేరుగా నిధులు పొందే అవకాశం లభిస్తుంది. సుమారు 25 నెలల స్వల్ప కాలంలోనే ఈ హోదాను సాధించడం గమనార్హం.

దీనివల్ల మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ విస్తరణ పనులు మున్ముందు మరింత వేగంగా సాగుతాయి. నల్గొండ నగరాన్ని హైదరాబాద్ స్థాయికి సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు ప్రాజెక్టులను ప్రకటించింది. అందులో.. సుమారు 700 కోట్ల రూపాయల వ్యయంతో నల్గొండ చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే ధర్వేశిపురం వరకు 6 వరుసల రహదారి పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఏఎంఆర్పీ కాలువల లైనింగ్ పనుల కోసం ప్రభుత్వం 450 కోట్ల రూపాయలను కేటాయించింది. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నగరం అంతటా సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, డబుల్ రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గృహ వసతి కల్పించనున్నారు. ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత కలిగిన బ్రహ్మగారి గుట్ట మరియు లతీఫ్ సాబ్ దర్గా గుట్టలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నారు.

### సమిష్టి కృషితో పురోగతి

రాజకీయాలకు అతీతంగా నల్గొండ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని మంత్రి పిలుపునిచ్చారు. దొరేపల్లి నుండి అనంతారం వరకు అంతర్గత రహదారుల అనుసంధానం ద్వారా రవాణా వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. శాంతియుత వాతావరణంలో.. ప్రజలందరి సహకారంతో నల్గొండను ఒక ఆదర్శవంతమైన కార్పొరేషన్‌గా మార్చనున్నారు. ఈ మార్పుల వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రియల్ ఎస్టేట్ రంగం కూడా పుంజుకునే అవకాశం ఉంది.

# ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో సంచలనం

ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేసి జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ కుంభకోణంలో భారీగా నగదు దారి మళ్లినట్టు తేలడంతో ఈ కేసులోకి ఈడీ ఎంట్రీ ఇచ్చింది. మనీలాండరింగ్ ఆరోపణలతో పలువు రాజకీయనాయకులను, అధికారులను, వ్యాపారులను కూడా ఈడీ విచారించింది. విదేశాలకు నగదు తరలించి బ్లాక్‌ను వైట్ చేసుకున్నారనే ఆరోపణలతోపాటు గత ఎన్నికల్లో ఆ డబ్బులు వాడుకున్నారనే అనుమానం ఉన్నందున మరింత లోతుగా దర్యాప్తు చేయాలని ఈడీ నిర్ణయించింది. అందులో భాగంగా నాటి ప్రభుత్వం, పార్టీలో కీలకంగా ఉన్న విజయసాయిరెడ్డిని ఈడీ విచారణకు పిలిచింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఇచ్చిన ఆధారాలను ఇప్పటికే విశ్లేషించిన ఈడీ విచారణ మరింత వేగవంతం చేయాలని చూస్తోంది. అందుకే కీలకమైన విజయసాయిరెడ్డిని ప్రశ్నించనుంది. ఈడీ వద్ద ఉన్న వివరాలతో ఆయన్ని గ్రిల్ చేయనున్నారు. అసలు నగదు మార్పిడి ఎలా జరిగింది? ఎందుకు కేవలం నగదు రూపంలోనే షాపుల్లో వ్యాపారం చేశారనే వివరాలతోపాటు పాలసీ మేకింగ్, అమలులో ఎవరి పాత్ర ఏంటనే విషయాలపై వివరాలు సేకరించనున్నారు. ప్రస్తుతం విజయసాయిరెడ్డి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. వైసీపీలో తనకు అవమానాలు జరిగాయని ఆరోపించిన విజయసాయిరెడ్డి తన ప్రాథమిక సభ్యత్వానికి, వైసీపీ ద్వారా వచ్చిన ఎంపీ పదవికి కూడా రాజీనామా చేశారు. అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. తాను వ్యవసాయం చేసుకుంటానని రాజీనామా సందర్భంగా ప్రకటించారు. అన్నట్టుగానే ఆయన రాజకీయాలపై స్పందించడం లేదు. అయినా గతంలో ఆయన ప్రభుత్వం, పార్టీలో కీలకంగా వ్యవహరించినందున నాటి కేసుల్లో ఆయనను దర్యాప్తు సంస్థలు పిలిచి ప్రశ్నిస్తున్నాయి. ఈ లిక్కర్ కేసులోనే పలు మార్లు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ పిలిచి ప్రశ్నించింది. ఇప్పుడు ఈడీ వంతు వచ్చింది. గతంలో కూడా విజయసాయి రెడ్డి కాకినాడ పోర్టు వ్యవహారంలో, జగన్ కేసుల్లో ఈడీ విచారణ ఎదుర్కొన్నారు. ఇప్పుడు లిక్కర్ స్కామ్‌లో విచారణకు హాజరుకానున్నారు.

# తెలంగాణలో మరో కొత్త పథకం

అప్పగించింది. ప్రజా భాగస్వామ్యంతో సాగే ఈ ప్రక్రియ ద్వారా నిజమైన అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి.

### అత్యంత పేదల గుర్తింపు ప్రక్రియ

ఈ సర్వే కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో గ్రామస్తుల సమక్షంలో జరుగుతుంది. మహిళా సంఘాల సభ్యులు ప్రతి వీధిని సందర్శించి ఆయా కుటుంబాల జీవన స్థితిగతులను పరిశీలిస్తారు. గ్రామంలోని ఇళ్ల రకాలను (పక్కా ఇల్లు, గుడిసె, రేకుల ఇల్లు) బట్టి ఒక చిత్రపటాన్ని తయారు చేసి అందరి అంగీకారంతో ప్రాథమిక జాబితా రూపొందిస్తారు. దీనిని మరోసారి మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులు క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే జిల్లా కలెక్టర్ ఆమోదానికి పంపిస్తారు. దీని ద్వారా నిరుపేదలను గుర్తించి ఓ కొత్త పథకాన్ని ప్రారంభించే యోచనలో సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది.

### ఎవరు అర్హులు.?

ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం కింది వర్గాల వారు ఈ పథకానికి అర్హులుగా పరిగణించబడతారు. సామాజిక వర్గాలు ఎస్సీ, ఎస్టీలు ముఖ్యంగా ఆదిమ తెగలకు చెందిన కుటుంబాలు. సొంత ఇల్లు లేదా స్థలం లేని వారు, మట్టి గోడలతో కూడిన చిన్న గదుల్లో ఉండేవారు. రోజువారీ కూలీపై ఆధారపడేవారు, సాగు భూమి లేని నిరుపేదలు. ఒంటరి మహిళలు, నిరాశ్రయులైన వృద్ధులు, పారిశుద్ధ్య కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు క్యాన్సర్, టీబీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు పని చేయలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు అర్హులుగా ఉండనున్నారు.

### ఎవరు అనర్హులు.?

పథకం దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం కొన్ని కఠిన నిబంధనలను విధించింది. కింది లక్షణాలు ఉన్నవారు ఈ పథకానికి అనర్హులుగా పేర్కొన్నారు. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా లేదా ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లిస్తున్నా నెలకు 10 వేల రూపాయల కంటే ఎక్కువ స్థిర ఆదాయం ఉన్నవారు కూడా దీనికి అనర్హులు. వీటితో పాటు ట్రాక్టర్ లేదా జీపు వంటి వాహనాలు కలిగి ఉన్న కుటుంబాలు 2.5 ఎకరాల కంటే ఎక్కువ మాగాణి భూమి లేదా సొంతంగా బోర్ బావి ఉన్నవారు బ్యాంకు నుంచి 50 వేల రూపాయల కంటే ఎక్కువ రుణం పొందిన వారు అనర్హులు.

### ప్రభుత్వ లక్ష్యం

ఈ సర్వే ద్వారా గుర్తించిన ఎనిమిది వేల పైచిలుకు కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించడంతో పాటు, వారికి శాశ్వత జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఐదు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు కానుంది.

# ఇండిగో సంస్థకు భారీ జరిమానా విధించిన డీజీసీఏ

నలుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి దర్యాప్తు జరిపింది. విమానాలు, సిబ్బందిని గరిష్టంగా వినియోగించుకోవడం (ఓవర్-ఆప్టిమైజేషన్), ప్రణాళిక సాఫ్ట్‌వేర్‌లో లోపాలు, యాజమాన్య పర్యవేక్షణ కొరవడటం వంటివి ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలుగా దర్యాప్తులో తేలింది. కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఇండిగో విఫలమైందని కమిటీ స్పష్టం చేసింది. ఈ వైఫల్యాలకు గానూ డీజీసీఏ కఠిన చర్యలు చేపట్టింది. నిబంధనల ఉల్లంఘనలకు ఒకేసారి రూ. 1.80 కోట్లు, 68 రోజుల పాటు నిబంధనలు పాటించనందుకు రోజుకు రూ. 30 లక్షల చొప్పున మొత్తం రూ. 20.40 కోట్లు కలిపి రూ. 22.20 కోట్ల జరిమానా విధించింది. దీంతో పాటు, 'ఇండిగో సిస్టమిక్ రిఫార్మ్ అష్యూరెన్స్ స్కీమ్ కింద రూ. 50 కోట్ల బ్యాంక్ గ్యారెంటీ సమర్పించాలని ఆదేశించింది. సంస్థ సీఈవో, సీఓఓలకు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, ఆపరేషన్స్ కంట్రోల్ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌ను బాధ్యతల నుంచి తొలగించాలని ఆదేశించింది. అయితే, ఇండిగో వేగంగా కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకురావడాన్ని, రద్దయిన లేదా మూడు గంటల కంటే ఎక్కువ ఆలస్యమైన విమానాల్లోని ప్రయాణికులకు రూ. 10,000 విలువైన వోచర్లు అందించడాన్ని డీజీసీఏ పరిగణనలోకి తీసుకుంది.

# దేశానికి ఉగ్ర ముప్పు

పాటు కొన్ని కీలక నగరాలను లక్ష్యంగా చేసుకుని ఈ కుట్రలు సాగుతున్నాయని భద్రతా సంస్థలు అనుమానిస్తున్నాయి. ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్స్ ప్రకారం, ఖలిస్తానీ ఉగ్రవాద సంస్థలు విదేశాల్లో కూర్చుని భారత్‌లోని లోకల్ గ్యాంగ్‌స్టర్ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నాయి. పంజాబ్, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే ఉన్న నేరగాళ్లను సంప్రదించి, ఆయుధాలు, నిధులు, లాజిస్టిక్ సహాయం అందిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామం భద్రతా వర్గాల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

### దేశ వ్యాప్తంగా హై అలర్ట్

రిపబ్లిక్ డే పరేడ్ జరిగే మార్గాలు, రెడ్ ఫోర్ట్ పరిసరాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాలు, మార్కెట్ ప్రాంతాలు వంటి జనసమ్మర్దం ఎక్కువగా ఉండే ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఢిల్లీలో అదనపు భద్రతా బలగాలను మోహరించడంతో పాటు, అండర్‌కవర్ పోలీసుల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

### బీఎస్ఎఫ్ అలర్ట్

అదే సమయంలో, డ్రోన్ దాడుల అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆకాశమార్గంలో కూడా పటిష్ఠ నిఘా కొనసాగుతోంది. రిపబ్లిక్ డే వేడుకలు పూర్తయ్యే వరకు ఢిల్లీ పరిధిలో నో-ఫ్లై జోన్ అమలులో ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల్లో కూడా బీఎస్ఎఫ్, ఎన్ఎస్‌జీ, ప్రత్యేక కమాండో బృందాలను అప్రమత్తం చేశారు.

### సైలెంట్ స్ట్రైక్స్

భద్రతా వర్గాల సమాచారం ప్రకారం, ఈసారి ఉగ్రవాద సంస్థలు నేరుగా భారీ దాడులకన్నా, చిన్న గుంపుల ద్వారా సైలెంట్ స్ట్రైక్స్ చేయాలనే వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల సాధారణ ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యంత కీలకమని అధికారులు సూచిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచే రిపబ్లిక్ డే వేడుకలను ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైతే మరిన్ని భద్రతా చర్యలు అమలు చేస్తామని స్పష్టం చేశాయి.

# "లక్కీ డ్రా" పేరుతో మోసాలు

## - ఇన్‌ఫ్లుయెన్సర్లకు సజ్జనార్ హెచ్చరిక




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సామాజిక మాధ్యమాల్లో లక్కీ డ్రా పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. "రీల్స్‌లో బిల్డప్.. రియాల్టీలో ఫ్రాడ్, లక్కీ డ్రా ఇన్?ఫ్లుయెన్సర్ల పట్ల జాగ్రత్త" అంటూ 'ఎక్స్' వేదికగా హెచ్చరించారు. లక్కీ డ్రా పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారంటూ ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఇన్‌ఫ్లుయెన్సర్లను విశ్వసించవద్దని ప్రజలకు సూచించారు. కొంతమంది ఇన్‌ఫ్లుయెన్సర్లు కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామని లక్కీ డ్రాల పేరుతో మోసాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా ఆగిపోవడంతో లక్కీ డ్రాలు అంటూ కొత్త వేషాలతో ఇన్‌ఫ్లుయెన్సర్లు దర్శనమిస్తున్నారని వెల్లడించారు. అమాయకపు ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని నిండా ముంచుతున్నారని, అలాంటి ఇన్‌ఫ్లుయెన్సర్లపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ది ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ యాక్ట్-1978 ప్రకారం లక్కీ డ్రాల పేరుతో మోసం చేసే ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మోసాలకు పాల్పడేవారు సెలబ్రిటీలైనా, సోషల్ మీడియా స్టార్లు అయినా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాప్యులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం లక్ష్యంగా సర్పంచ్ భాస్కర్ చర్యలు

- గ్రామాభివృద్ధిలో భాగంగా ఆలయాల పరిసరాల్లో పిచ్చి మొక్కల తొలగింపు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ హనుమాన్ ఆలయం, శ్రీ రామాలయం పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, చెత్త, గడ్డిని గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో తొలగించారు. ఆలయాలకు వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ శుభ్రత కార్యక్రమం చేపట్టామని సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగిస్తామని సర్పంచ్ అనుముల భాస్కర్ పేర్కొన్నారు.

# మంత్రి వివేక్ ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ కాంగ్రెస్‌కు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ రాజీనామా

**మంచిర్యాల** మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీలో ఒంటెద్దు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలు, నియంత పరిపాలన తీవ్రంగా కలిచి వేసిందని పేర్కొంటూ కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. త్వరలో తాను అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు రాజిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రాజీనామాకు గల కారణాలను లేఖ ద్వారా వివరించారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, చెన్నూర్ మేనిఫెస్టోకు ఆకర్షితుడినై గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ , స్థానిక శాసన సభ్యుడు గడ్డం వివేక్ విజయానికి విశేష కృషి చేశానని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీలో ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని ఆరోపించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. మంత్రి వివేక్ చెన్నూరు నియోజకవర్గానికి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టోలో ఒక్క హామీని నెరవేర్చ లేదని దుయ్యబట్టారు. దీనికి తోటు నియోజకవర్గంలో 45 వేల మంది యువకులకు ఉద్యోగాలు, మైనింగ్ ఇన్సిట్యూట్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, అగ్రిరీసెర్చ్ సెంటర్, అగ్రికల్చర్ మినీ యూనివర్సిటీ, కరకట్టల నిర్మాణం హామీ ముందడుగు పడలేదని వెల్లడించారు. ఎమ్మెల్యే వివేక్‌పై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత, వివేక్ విడుదల చేసి మోసపూరిత మేనిఫెస్టోతో ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోవడంతోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు.

# పశు సంపదను పూజించే సాంప్రదాయమే కనుమ

**రాయచోటి,** పశుసంపదను పూజించే సాంప్రదాయమే పవిత్రమైన కనుమ పండుగని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మౌర్య రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో వేసిన చిట్కా కుప్పలను సందర్శించి జ్యోతులను వెలిగించారు. చిట్టాకుప్పల దగ్గరికి తరలివచ్చిన ప్రజలను సంస్కృతి సంప్రదాయాల పై చర్చించారు. ఈ సందర్భంగా మౌర్య రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చుట్టాకుప్పల వద్దకు పశువులు పెద్ద సంఖ్యలో లేకపోయినా చిటకుప్పలను చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడం సంతోషదాయకమని చెప్పారు.రాయచోటి పట్టణం పాతరాయచోటి నందు టిడిపి నేత పదిలం శివ ఏర్పాటు చేసిన కనుమ సంబరాల కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టీడీపీ యువనాయకులు మౌర్యా రెడ్డి పాల్గొన్నారు.పశువులు మనకు అసలైన సంపదని,పశు వులకు,అన్నదాతలకు విడదీయరాని అనుబంధం ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మౌర్యా రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రోజు సాయంత్రం రాయచోటి పట్టణం పాతరాయచోటి నందు టిడిపి నేత పదిలం శివ ఆహ్వానం మేరకు సంక్రాంతి పండుగ కనుమ సంబరాల కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలతో కలిసి మౌర్యా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పుష్పాలంకరణతో గావించిన ఎద్దులబండి ఊరేగింపు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు తేవాలని,రాయచోటి నియోజకవర్గ ప్రజలకు మంచి జరగాలని ఆకాక్షించారు.పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పదిలం శివను ఆయన అభినందించారు.శనివారం చిన్నమండెం మండలం,కలిబండ గ్రామం,మురుగువాండ్లపల్లెకు చెందిన కనకంటి శివారెడ్డి కుమారుడు కనకంటి చిన్నపరెడ్డి అకాల మరణం చెందడం పట్ల రాష్ట్ర రవాణా, క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు మౌర్యా రెడ్డి గారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శనివారం బాధితుని స్వగృహానికి చేరుకున్న మౌర్యా రెడ్డి , చిన్నప రెడ్డి భౌతికకాయానికి



పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం శోకసంద్రంలో ఉన్న మృతుని తండ్రి శివారెడ్డిని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యువకుడైన చిన్నప రెడ్డి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నమండెం మండల అధ్యక్షులు మూగి రెడ్డప్ప, ముఖ్య నాయకులు పెద్దిరెడ్డి, మరియు పలువురు పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వీరందరూ మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని .అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డు నందు ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనుమ పండుగను పురస్కరించుకొని శ్రీ శ్రీ కూటాలమ్మ తల్లికి టిడిపి నాయకులు అరమాటి నారాయణరెడ్డి చిట్లా కుప్ప దగ్గరకి ఏర్పాటుచేసిన చాందిని బండికి పూజలు చేసి టెంకాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు మిన్నం రెడ్డి. మౌర్యా రెడ్డి.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహ జ్యోతిని సద్వినియోగం చేసుకోండి

**- 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బలిజ రాజారెడ్డి**



**కోరుట్ల** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న గృహ జ్యోతి పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ 16 వార్డు ఇంచార్జీ బలిజ రాజారెడ్డి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 200 యూనిట్ల వరకు వినియోగం ఉన్న ప్రతి ఒక్కరికి గృహ జ్యోతి పథకం కింద కరెంటు బిల్లును మాఫీ చేసి ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. వార్డులో అర్హులు ఉంటే ఇప్పటికీ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన కోరారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావుల సహకారంతో అర్హులందరికీ ఉచిత విద్యుత్ అందేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ఉచిత విద్యుత్తు వినియోదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న శుభాకాంక్షలు పత్రాలను శనివారం విద్యుత్ అధికారులు వినియోగదారులకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కమల్లు, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి ధర్మపురి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అడ్లూరి



**ధర్మపురి** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధర్మపురి పర్యటన నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం రోజున పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,ధర్మపురి మండలానికి రానున్నారని తెలిపారు. ఆయన పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ధర్మపురి ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రూ.200 కోట్లతో యంగ్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, గోదావరి నది కలుషితం కాకుండా 17 కోట్లు రూపాయలతో సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు.టీఎఫ్ఐడీ ద్వారా రూ.15 కోట్ల ద్వారా ధర్మపురి పట్టణంలో అనేక పనులు చేశామని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు మార్పు, కొత్త స్తంభాల ఏర్పాట్లకు రూ.4 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు.అదేవిధంగా ధర్మపురి పట్టణంలోని అన్ని కుల సంఘ భవనాల నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు..ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ధర్మపురి నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధనకై చేపట్టిన 40 వ రోజు దీక్షలకు మద్దతు తెలియజేసిన ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎరుకల కృష్ణ




**ఎమ్మిగనూరు** ఆదోని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని చేపట్టిన రిలే నిరహార దీక్షలో 40 వ రోజున ప్రజా సంఘాల నాయకులు నాగన్న ,వెంకటేష్, బతకన్నా, ఎల్లప్ప దీక్షలో కూర్చుని మద్దతు తెలియజేశారు, ఈ సందర్భంగా దీక్షలకు మద్దతుగా వై హెచ్ పి ఎస్ ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ దీక్షలకు మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసి నాయకులు కమల గణేష్, శేఖర్ నాయుడు ,ఆఫ్రిద్ ,కాజా , సత్తన్న, రాజు, బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ రాయలసీమ జిల్లాలోని కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తూ అభివృద్ధి చేయలేకపోతున్నారని, మా పశ్చిమ ప్రాంతమైన ఐదు నియోజకవర్గాల ప్రజలు ఆదోని జిల్లా కావాలని ఎన్నో సంవత్సరాల నుండి పాలక ప్రభుత్వాలకు విన్నవించుకున్నప్పటికీ పట్టీ పట్టనట్లు ఉండడాని పశ్చిమ ప్రాంత ప్రజలు కూడా గమనిస్తున్నారని , ఆదోని జిల్లా ఏర్పాటుకు ఐదు నియోజకవర్గాలకు పరిపాలన సౌలభ్యం ఆదోని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడానికి భౌగోళికంగా అన్ని వసతులు ఉన్నాయని ,ఈ ప్రాంతానికి విద్య, వైద్యం ,త్రాగు సాగునీరు ఏర్పాటు అయితే ఈ ప్రాంత ప్రజలు తమ భూములను మూడు పంటలు పండించుకుని తమ కుటుంబాలను పోషించుకుంటూ ఈ ప్రాంత అభివృద్ధి ని కోరుకుంటున్నారని , పశ్చిమ ప్రాంతంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు కూడా ఆదోని జిల్లాతో నే పూర్తి అవుతాయని రాష్ట్ర కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ యొక్క పక్షిమ ప్రాంత ప్రజల కోరిక ఆదోని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, ప్రసాద్, బాలరాజు ,యూసోపు, జయన్న తదితరులు పాల్గొన్నారు

## కొండాపూర్‌లో భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్** కొండాపూర్ స్క్రాప్ గోదాంలో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. కెఎంకే షూటింగ్ డెకరేషన్ మెట్రో గోదాంలో ప్రమాదం జరిగింది. ఘటనలో మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. ఫైర్ ఇంజన్లు మంటలను కంట్రోల్ చేసేనేసిందుకు రంగం లోకి దిగాయి. ప్రయాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

## ఎల్లంపేట జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

**- కంటైనర్ లారీ ఢీ ఒకరు మృతి - భారీగా ట్రాఫిక్ జామ్**

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై డబిల్పూర్ కమాన్ వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మేడ్చల్ నుంచి తూప్రాన్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న అశోక్ లేలాండ్ 'బడా దోస్త్' ఆటోను ఢీకొనడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు.

ప్రమాద తీవ్రత కారణంగా ఆటో పూర్తిగా నుజ్జునుజ్జు అయి, డ్రైవర్ వాహనంలో ఇరుక్కుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసే ప్రయత్నాలు చేపట్టారు.ఈ ప్రమాదంతో ఎల్లంపేట నుంచి కల కల్ వరకు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ప్రమాదానికి సంబంధించిన వివరాలను మేడ్చల్ పోలీసులు సేకరిస్తున్నారు.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హోరా హోరీగా రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు

**- మౌలాలి స్వామి ఉరుసు సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహణ.**

**- బండలాగుడు పోటీలను ప్రారంభించిన తుగ్గలి నాగేంద్ర,బత్తిన వెంకట రాముడు.**



**తుగ్గలి:** తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లి గ్రామం నందు మౌలాలి స్వామి ఉరుసును గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మౌలాలి స్వామి ఉరుసు సందర్భంగా ఉప్పర్లపల్లి గ్రామం నందు శనివారం రోజున రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించారు.ఈ బండలాగుడు పోటీలను ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ శాఖ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు లు ఘనంగా ప్రారంభించారు. శనివారం రోజున ప్రారంభమైన బండలాగుడు పోటీలలో దాదాపు 20 కాడేలు పాల్గొనినట్లు నిర్వాహకులు తెలియజేశారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 50,000 రాముల బ్రదర్స్, రెండవ బహుమతి 40000 షేక్ మౌలాలి బ్రదర్స్,మూడవ బహుమతి 20000 లక్ష్మీ నాయక్,నాలుగవ బహుమతి 10000 దేవేంద్ర,ఐదవ బహుమతి 5000 లక్ష్మీ దేవమ్మ లు నగదు బహుమతులను విజేతలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్,అప్పా చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, నీలా ప్రసాద్,నీలా మనోహర్, కేశవరెడ్డి, ఎర్రగుడి వెంకటస్వామి,విద్యా కమిటీ చైర్మన్ కంబగిరి,సుంకప్ప,ఈశ్వరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్,పోస్ట్ వెంకటేష్,కంబగిరి,రాము నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని మౌలాలి స్వామి ఆశీర్వాదాలు పొంది దూలపు పోటీలను ఘనంగా నిర్వహించారు. ఎలాంటి ఆ వాంఛనీయ సంఘటనలు జరగకుండా జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వైసిపిలో విడి టీడీపీలో చేరికలు

**- దొన్నుదొర ఆధ్వర్యంలో కండువా కప్పి టీడీపీ పార్టీ లో ఆహ్వానించారు**



**అరకులోయ** అరకునియోజకవర్గ అనంతగిరి మండలం వెలమామిడి గుమ్మంతి పోడెల్తీ గ్రామాలకు చెందిన 50 కుటుంబలు వైసిపి ని విడి శనివారం టీడీపీ చేరారు అరకులోయ మండల కేంద్రంలో టీడీపీ ఇంచార్జి విజయనగరం ఆర్టీసీ జోనల్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలు టీడీపీ లో వెలమామిడి గుమ్మంతి పోడెల్తీ గ్రామాల వైసిపీ కార్యకర్తలు సుమారు 50 కుటుంబాలు అరకులోయ నియోజకవర్గ ఇంచార్జ్ దొన్నుదొర పార్టీ కార్యాలయం లో కండువా కప్పి టీడీపీ లో ఆహ్వానించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసం నింపుతూ ఉంది అన్నారు అదే విశ్వాసం వెలమామిడి గుమ్మంతి పోడెల్తీ గ్రామ ప్రజలు టీడీపీ లో చేరడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో పి మోహన్ రావు టి. అప్పారావు పి. వెంకటరావు అప్పన్న బీమన్నా పి.నాగేశ్వరావు కొండబాబు చరణ్ సాయిరాం కొండలరావు తాతరావు జె. కొండబాబు బొంజిబాబు సోమ్మన్న అప్పారావు కాంతమ్మ బీమన్నా పందన్న లక్ష్మణ్ మాజి వార్డునెంబర్ చిన్న పెస కమిటీ సుశాంత్ లక్ష్మణ్ రావు మాజి సర్పంచ్ లక్ష్మి మనోజ్ ఎస్.రాంబాబు శివాజీ రంగారావు దేముడు సోమ్మాన రామరావ్వు అప్పలకొండ చిన్నరావు గణేష్ సన్యాసి రావు శంకరావు బుధ్రన్న తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

**- దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల,** దివ్యాంగులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని,దివ్యాంగులు ఎవరు కోల్పోవద్దని మనోధైర్యంతో ముందుకు సాగాలనికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.శనివారం పట్టణంలోని జువ్వాడి భవన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, పలువురు దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు.దివ్యాంగులకు అవసరమైన స్కూటీలు, బ్యాటరీ వాకర్స్ ,బ్యాటరీ సైకిల్స్, ల్యాప్ టాప్ 5జి ఫోన్ వంటి ఉపకరణాలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు.ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జగిత్యాల జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలనేదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ఉచిత ఉపకారణాలు స్కూటీ లు, బ్యాటరీ వాకర్స్ ,బ్యాటరీ సైకిల్ పంపిణీ వారి జీవితాల్లో మార్పు తీసుకొస్తుందన్నారు.దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో ఎదగాలని కోరుకుంటున్నానన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే లబ్ధి చేకూరేలా మరిన్ని ఉపకరణాలను త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు.. దివ్యాంగుల అవసరాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను రూపొందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని కోరుట్ల కు 13, మెట్ పల్లి 9, మల్లాపూర్ 15, ఇబ్రహీంపట్నం 4 ఉపకరణాలు రాగా అందులో 22 స్కూటీలు, 7 బ్యాటరీ సైకిల్, 8 వీల్ చైర్ ,3 ల్యాప్ టాప్, ఒక 5జి ఫోన్ వచ్చినట్లు కృష్ణారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు అజీజ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ ఉపాధ్యక్షులు నయీమ్, నాయకులు రిజ్వాన్ పాషా, చిట్యాల లక్ష్మీనారాయణ, తెడ్డు విజయ్, వెంకటస్వామి, వాసిద్, నజ్జు, దివ్యాంగుల జిల్లా ఉపాధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ రావు, ముజ్జు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# విషంకక్కడం మానుకో మంత్రి సవిత

- జగన్‌కు మంత్రి సవిత హితవు - సీఎం చంద్రబాబు హయాంలో అభివృద్ధి పరుగులు
- ఓర్వలేకపోతున్న వైసీపీ బ్యాచ్ - సొంత కార్యకర్తలనే వేధించిన చరిత్ర నీది
- ఉషశ్రీ చరణ్ పై మంత్రి సవిత మండిపాటు
- కళ్యాణదుర్గం అభివృద్ధిపై చర్చకు వస్తా డేట్ చెప్పు : మంత్రి సవిత
- బీచిగానిపల్లిలో రూ.80 సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సవిత శంకుస్థాపన



**పరిగి/శ్రీసత్యసాయి (ప్రశ్న న్యూస్ )** అప్పులు, పశు, జింక మాంసాల పేరుతో సొంత కార్యకర్తలనే కేసుల పెట్టి, వేధించిన చరిత్ర మీదని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంపై విషం కక్కడం మానుకోవాలని, కూటమి ప్రభుత్వానికి సహకరించాలని జగన్ కు, ఆయన పార్టీ నాయకులకు హితవు పలికారు. పరిగి మండలం పాత్రగానీపల్లి గ్రామం నుంచి బీచిగానిపల్లి గ్రామం వరకు రూ. 80 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బీచిగానిపల్లిలో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోనూ, నియోజక వర్గంలోనూ అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీచిగానిపల్లిలో ఉపాధి హామీ పథకం కింద రూ. 4 కోట్లతో 56 పనులు చేశామన్నారు. రూ. 76 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. తాగునీటి కల్పనకు మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించామన్నారు. రూ. 2 కోట్లు వెచ్చించి బీసీ హాస్టల్ ను నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే బీసీ, ఎస్సీ హాస్టళ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు చేశామని, సంక్షేమంతో పాటు సంపద సృష్టిస్తున్నామని, ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొస్తున్నామన్నారు.

### విషం కక్కడం మానుకో

జగన్ అయిదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే చేసి చూపించామని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి జగన్, ఆయన పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. రప్పా..రప్పా... అంటూ అధికారులను, కాంట్రాక్టర్లను, పెట్టుబడిదారులను కూడా బెదిరిస్తున్నారన్నారు. వారి బెదిరింపులకు ఎవరూ బెదిరిపోరన్నారు. వారు ఎంతరెచ్చగొట్టినా, కూటమి ప్రభుత్వం సంయమనం పాటిస్తోందన్నారు. ఇప్పటికైనా జగన్ పద్ధతి మార్చుకోవాలని, కూటమి ప్రభుత్వం విషం కక్కడం మానుకోవాలని, అభివృద్ధికి సహకరించాలని మంత్రి సవతి హితవు పలికారు.

### సొంత కార్యకర్తలనే వేధించిన చరిత్ర నీది.

అప్పులు, జింక, పశు మాంసాల పేరుతో సొంత కార్యకర్తలపైనే కేసులు పెట్టి వేధించిన చరిత్ర నీదని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పై మంత్రి సవిత ఫైరయ్యారు. అయిదేళ్లలో కళ్యాణదుర్గంలో చేసిన అభివృద్ధిపై తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని, డేట్ చెప్పు వస్తానని మంత్రి సవిత సవాల్ విసిరారు. 18 నెలల కాలంలో పెనుకొండ నియోజక వర్గంలోనూ, బీచగానిపల్లిలో చేపట్టిన అభివృద్ధిపైనా చర్చకు రెడీ అని స్పష్టంచేశారు. వలస పక్షుల మాటలను పెనుకొండ నియోజక వర్గ ప్రజలు పట్టించుకోరన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో బీచిగానిపల్లి వాసులు పాల్గొన్నారు.

## రజకులకు కేటాయించిన స్థలంలో

# బ్రాహ్మణ సంఘ భవనం

- బీసీ కులసంఘాల భవనాలు ఊరు బయట - బ్రాహ్మణ సంఘ భవనం మాత్రం నడి పట్టణంలో
- ఆధునాతన దోభీఘాట్‌కు మంగళం పాడినట్లేనా?



**మంథని ( ప్రశ్న న్యూస్)** మున్సిపల్ ఎన్నికల వేళ కులసంఘాలకు తాయిలాలిచ్చే కార్యక్రమంలో భాగంగా కుల సంఘ భవనాలకు శంఖుస్థాపనలు చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు రజకులకు కేటాయించిన స్థలంలో బ్రాహ్మణ సంఘ భవనానికి శంఖుస్థాపన చేయడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మంథని పట్టణంలోని పవర్‌హౌజ్ కాలనీలోని ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద గల ప్రభుత్వ స్థలంలో అధునాతన దోభీఘాట్ నిర్మాణం కోసం రూ. 2 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో సెప్టెంబర్ 21, 2023 రోజున మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో గారితో పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న పుట్ట మధూకర్ శంఖుస్థాపన చేయించారు. తర్వాత అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో అధునాతన దోభీఘాట్ పనులు నిలిచి పోగా ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆ పనులను కొనసాగించడానికి ఆసక్తి చూపించలేదు. దానికి తోడు అప్పటి ప్రభుత్వ ఆనవాళ్లు చెరిపేసే కార్యక్రమంలో భాగంగా అధునాతన దోభీఘాట్ స్థలంలో రూ. 30 లక్షలతో బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణం కోసం ఈ నెల 12న శంఖుస్థాపన కోసం శిలాఫలకం వేశారు. అయితే పట్టణంలోని అన్ని కులాలకు సంబంధించిన వారి అవసరాలకు ఉపయోగపడే అధునాతన దోభీఘాట్ అనేది కేవలం ఒక రజకులకే కాక యావత్ పట్టణ ప్రజలకు ఉపయోగపడే నిర్మాణం. అట్టి నిర్మాణాన్ని కొనసాగించాల్సింది పోయి దాని స్థానంలో బ్రాహ్మణ సంఘ భవనం నిర్మించడం ఎంతవరకు సమంజసమని రజకులతో పాటు పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక అసలు విషయానికి వస్తే పూసల, కుమ్మరి, మేర, స్వర్ణకారుల, నాయీ బ్రాహ్మణ మరియు కాపు కుల సంఘ భవనాలకు సైతం ఇదే రోజున మంత్రి శ్రీధర్‌బాబు శిలాఫలకం వేసి శంఖుస్థాపన చేశారు. కానీ బ్రాహ్మణ సంఘానికి మాత్రం అధునాతన దోభీఘాట్‌కు కేటాయించిన స్థలంలో పట్టణం నడిబొడ్డున శంఖుస్థాపన చేసి మిగతా బీసీ కుల సంఘాలను మాత్రం ఊరి బయట బొక్కల వాగు బఫర్ జోన్‌లో మరియు కూచిరాజ్ పల్లి లాంటి పట్టణానికి దూరంగా ఉన్న స్థలంలో శంఖుస్థాపన చేయడాన్ని బట్టి ఆయనకు తన కులం పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని తేటతెల్లం అవుతోంది. మంథని నడిబొడ్డున ఇప్పటికే శంఖుస్థాపన చేసిన అధునాతన దోభీఘాట్ స్థలం పక్కనే రజక సంఘం భవనానికి శంఖుస్థాపన చేసి దోభీఘాట్ పనులు కూడా పూర్తి చేసినట్లయితే అందరికీ అందుబాటులో ఉండే అవకాశం ఉన్నప్పటికీ అధునాతన దోభీఘాట్ స్థలంలో బ్రాహ్మణ సంఘ భవనానికి శంఖుస్థాపన చేసి రజక సంఘ భవనానికి మాత్రం బోయిన్‌పేట్ చిల్డ్రన్స్ పార్కు



వద్ద శిలాఫలకం వేయడం వెనుక ఆంతర్యం ఏంటి? రజకులు నడి పట్టణంలో ఉండకూడదా? అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఇప్పటికైనా రజకులకు కేటాయించిన స్థలంలోనే రజక సంఘం భవనం నిర్మించడంతో పాటు గతంలో మంజూరయిన అధునాతన దోభీఘాట్ పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుపై ఉందని, తక్షణం ఈ దిశగా చర్యలు చేపట్టాలని రజకసంఘం నాయకులతో పాటు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన సర్పంచులు శిక్షణ కార్యక్రమాలకు

# తప్పక హాజరు కావాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఆర్ట్స్ క్యాంపస్లో సర్పంచుల అవగాహన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పాలనపై పట్టు సాధించే విధంగా ఈనెల 19 నుండి 23 వరకు ఐదు రోజులపాటు 492 మంది సర్పంచులకువిడతల వారీగా శిక్షణ కార్యక్రమాలు. ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నూతన సర్పంచ్లకు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం పంచాయతీ అధికారాలు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, , బాధ్యతలపై, గ్రామసభలు, పంచాయతీ సమావేశాల నిర్వహణను వివరించనున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ప్రజారోగ్యంపై అవగాహన .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధుల వినియోగం, చేపట్టనున్న పనులు, పన్నుల వసూళ్లు, సంబంధిత 24 అంశాలపై సుదీర్ఘంగా వివరించనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టార్చ్ ను ప్రారంభించిన ఎంపీడీవో



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రెండవ దశ సీఎం కప్ టార్చ్ ర్యాలీ ఎంపీడీవో జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాజ్యోతిని ప్రారంభించారు. ఈ క్రీడాజ్యోతి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి నెహ్రూ విగ్రహం, హనుమాన్ మందిర్ మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ మనమందరం పాల్గొనాలి, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆటల పోటీలు నిర్వహిస్తూ అందులో విజేతలను పై స్థాయికి పంపడమే ఇందులో ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీ ఓ రాజేష్, ఎమ్మార్వో శాంత, సిఐ బిక్షపతి, సిరికొండ ఎస్సై రామకృష్ణ, దర్పల్లి ఎస్సై శ్రీనివాస్, ధర్పల్లి గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, ఉపసర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, చక్రపాణి, ప్రశాంత్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పలు చోట్ల చైన్ స్నాచర్ల హల్ చల్

**హైదరాబాద్** హైదరాబాదు నగరంలో ఒక్కసారిగా స్నాచార్లు రెచ్చిపోయారు మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలోని హయత్ నగర్, నాగోల్ మరియు చైతన్యపురి పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస స్నాచింగ్లకు పాల్పడ్డారు దుండగులు, హయత్ నగర్ అంజనాద్రి నగర్ లో గుడికి వెళ్లి వస్తున్న విజయ అనే మహిళ మెడలో నుండి 3.5 తులాల పుస్తెలతాడు లెక్కెళ్లారు, నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మనెమ్మ అనే మహిళా మెడలో నుంచి 2.5 తులాల బంగారు పుస్తెలతాడు చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో మహిళా మెడలో నుంచి బంగారు చైన్ లాకెళ్లి పరారయ్యారు దుండగులు, బైక్ పై వచ్చిన దుండగులుద్దరూ స్నాచింగ్స్ కు పాల్పడుతూ పరారయ్యారు. ఘటనకు సంబంధించిన వీడియోలు సీసీ కెమెరాలు రికార్డు అవ్వగా వాటి ఆధారంగా పోలీసులు నిందితులను పట్టుకోవడానికి బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు...

## గ్రూప్-03లో ఉద్యోగం సాధించిన గంగాపురి యువకుడు శ్యాం కుమార్ రెడ్డి

- సీనియర్ అకౌంటెంట్‌గా నియామక ఉత్తర్వుల స్వీకరణ
- పెద్దపల్లి డిటిఓలో పోస్టింగ్ - అభినందించిన పలువురు



**మంథని** మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి గ్రామానికి చెందిన అట్టి శ్యాం కుమార్ రెడ్డి ఇటీవల నిర్వహించిన గ్రూప్-03 పరీక్షల్లో 800ల ర్యాంకు సాధించి ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో సీనియర్ అకౌంటెంట్‌గాప్రభుత్వ ఉద్యోగాన్ని పొందాడు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన శ్యాం కుమార్ రెడ్డి కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకోవడం పలువురికి ఆదర్శంగా నిలిచాడు. గ్రామీణ ప్రాంతంలో పరిమిత వనరుల మధ్య విద్యాభ్యాసం కొనసాగించిన ఆయన, అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే లక్ష్యాన్ని వదలకుండా నిరంతరం శ్రమించారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివిన ఫలితంగానే ఈ గ్రూప్?03 పరీక్షలో విజయం సాధించానని శ్యాం కుమార్ రెడ్డి తెలిపారు. తల్లిదండ్రుల దీవెనలు, కుటుంబ సభ్యుల సహకారం, గ్రామ ప్రజల ఆశీస్సులే తన విజయానికి ప్రధాన కారణం శ్యాం కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా చదువుపై తనకు ఉన్న నమ్మకం, పట్టుదలే తనను ముందుకు నడిపించాయని శ్యాం కుమార్ తెలిపారు. గ్రూప్-03 పరీక్షల్లో 800ల ర్యాంకు సాధించి సాధించిన అనంతరం పెద్దపల్లి ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్‌గా నియామక ఉత్తర్వులు అందుకుని సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం రావడం తన జీవితంలో మర్చిపోలేని ఘట్టమని, ఈ అవకాశం లభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. తన ప్రయాణంలో ఎదురైన కష్టాలు, చేసిన త్యాగాలు అన్నీ ఈ ఒక్క విజయంతో సార్థకమయ్యాయని ఆయన అన్నారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి శ్రమిస్తే తప్పకుండా విజయం సాధించగలరని శ్యాం కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగాపురి గ్రామ ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు శ్యాం కుమార్ రెడ్డిని అభినందిస్తూ, ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత యువతకు ఆయన విజయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## హాట్ బెలూన్ ప్రదర్శనలో అపశృతి

**హైదరాబాద్** హాట్ బెలూన్ ప్రదర్శనలో ప్రమాదం తప్పింది. బెలూన్లో సాంకేతిక సమస్య ఎదురయ్యింది. దాంతో బెలూన్ ను హైదరాబాద్ – ఇబ్రహీంబాగ్ చెరువు దగ్గర అత్యవసర ల్యాండింగ్ చేసారు. సాంకేతిక లోపంతో గాలి తగ్గడంతో బురదలో దిగినోయింది బెలూన్. అందులో ఉన్న ముగ్గురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో ప్రమాదం తప్పింది.

## ఆర్ధరాత్రి కారు బీభత్సం

# యువకుడికి తీవ్ర గాయలు

**హైదరాబాద్** హైదరాబాద్లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంపాపేట గ్రీన్ పార్క్ కాలనీ కామన్ వద్ద ఓ కారు ఓవర్ స్పీడ్తో బీభత్సం సృష్టించింది. సంక్రాంతి పండుగ సందర్భంగా స్నేహితులను కలిసిన అనంతరం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వెళ్తున్న సునీల్ కుమార్ (28) పై వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఢీకొట్టిన వెంటనే ఆగకుండా సుమారు 50 నుంచి 100 మీటర్ల వరకు యువకుడిని ఈడ్చుకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనాన్ని ఈడ్చుకెళ్తున్న కారు దృశ్యాలు సీసీ కెమెరాలో స్పష్టంగా నమోదయ్యాయి. ఈ ఫుటేజ్ ఇప్పుడు పోలీసుల దర్యాప్తుకు కీలకంగా మారింది. ఈ ప్రమాదంలో సునీల్ కుమార్కు తీవ్ర గాయాలు కావడం జరిగింది. స్థానికులు వెంటనే స్పందించి ఆయనను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న వైద్యులు బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు. సమాచారం అందుకున్న సైదాబాద్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేశారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు కోసం నిర్మించిన భవనంలో యూనియన్ కార్యాలయాన్ని తక్షణమే ఖాళీ చేయించాలి




**మచిలీపట్నం,** అంతర్జాతీయ సేవా సంస్థ రోటరీ క్లబ్ 2003 జూన్ 27వ తేదీన లక్షల రూపాయలు కేటాయించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మచిలీపట్నంలో ప్రతిరోజు గర్భిణీ స్త్రీలకు అందుబాటులో ఉండే విధంగా పరిచారుకుల పాకశాల మరియు చిన్నారుల స్నానాలు గదిని ఏర్పాటు చేసిన భవనమును చట్ట వ్యతిరేకంగా దాత ఆశయాలను తుంగలోకి తొక్కి ఆ భవనంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ బిల్డింగ్ గా ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ప్రశ్నించారు. శనివారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ రోగుల కోసం నిర్మించిన బిల్డింగులో యూనియన్ బిల్డింగ్ ఏర్పాటు చేయడం ఆ బిల్డింగులో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కి కేటాయించిన కుర్చీలను ఉపయోగించుకోవడం ఇది అధికార దుర్వినియోగం కాదా అని బాలాజీ ప్రశ్నించారు. ఈ అక్రమ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి తక్షణ విచారణ జరిపించాలని బాలాజీ కోరారు. యూనియన్ బిల్డింగును ఖాళీ చేయించి దాతలు ఏ ఉద్దేశంతో బిల్డింగ్ నిర్మించారో ఆ ఉద్దేశం నెరవేరే విధంగా చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు. చాలామంది చంటి పిల్లలకు స్నానాలు చేయించడానికి తగిన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని గర్భిణీ స్త్రీలకు ప్రసవించిన తర్వాత వారి కొరకు పత్యంతో కూడిన వంటకాలు చేయడానికి సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్న విషయం అధికారులకు కనిపించటం లేదా అని బాలాజీ ప్రశ్నించారు. జిల్లా ముఖ్య కేంద్రంలో ప్రధాన ఆస్పత్రిలో అంబులెన్సులు అన్నివేళలా అందుబాటులో ఉంచాలని కూడా బాలాజీ డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో లోపల అంబులెన్సులు అందుబాటులో లేకపోవడం వలన ఆసుపత్రి బయట ప్రైవేటు అంబులెన్సులు ఎక్కువ సంఖ్యలో ఉండి వేలాది రూపాయలు రోగుల నుండి వసూలు చేస్తున్నారని దీనిపై కూడా చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు.

# ఓట్ల కోసం కులసంఘాలను మోసం చేస్తున్న మంథని ఎమ్మెల్యే

**- కుల సంఘ భవన నిర్మాణాల్లో కుల వివక్ష చూపించిండు - మంథని దాటి రాష్ట్రాన్ని మోసం చేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్**

**- ప్రజల్లో చైతన్యం వచ్చే వరకు పోరాటం చేస్తూనే ఉంటా - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని ( ప్రశ్న న్యూస్ )** ఎన్నికలు వస్తేనే అభివృద్ధి పనులు గుర్తుకు వచ్చే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఈసారి ఓట్ల కోసం కుల సంఘాలను మోసం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అక్టోబర్ మాసంలో కుల సంఘాలకు భవనాలు మంజూరు చేశానంటూ పాలాభిషేకాలు చేయించుకున్న మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ ఆ భవనాలకు జనవరి 12న శంఖుస్థాపనలు చేశారని అన్నారు. అయితే మంథని పట్టణంలోని పోచమ్మ గుడి వద్ద మేర, పూసల, స్వర్ణకార, కుమ్మరి, నాయిబ్రాహ్మణ కుల సంఘాలకు ఒకే చోట భవన నిర్మాణాల కోసం శిలాఫలకాలు వేసి శంఖుస్థాపన చేశారని, అయితే ఆ ప్రాంతమంతా వాగు ఒడ్డున ఉందని, ముంపుకు గురయ్యే ప్రాంతంలో కులసంఘ భవనాలు నిర్మించడం ఏంటని ప్రశ్నించారు. బఫర్ జోన్, నాలా నద్దీ ప్రాంతాల్లో నిర్మించిన నిర్మాణాలను తొలగిస్తున్న క్రమంలో ఇక్కడ భవనాలు నిర్మిస్తామనడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సాధారణంగా టెండర్లు పూర్తయి సైట్ ఆధీనంలోకి వచ్చి కాంట్రాక్ట్ చేతికి సైట్ అందిన తర్వాతనే శిలాఫలకాలు వేసి శంఖుస్థాపనలు చేస్తుంటారని, ఒక్కోసారి కాంట్రాక్ట్ వచ్చి సైట్ ఆదీనంలోకి రాకపోసే క్యాన్సల్ అయ్యే ప్రమాదం కూడా ఉంటుందని ఆయన వివరించారు. కానీ ఇక్కడ ఏమీ లేకుండానే కేవలం టెండర్లు పిలిచి శంఖుస్థాపనలు చేసి కుల సంఘాలను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మోసం చేశాడని అన్నారు. అంటే వాగు ఒడ్డున ఉన్న కులసంఘా భవనాలన్నీ వాగులో కొట్టుకుపోవాలన్నదే ఆయన ఆలోచననా అని ప్రశ్నించారు. అంతేకాకుండా ఈ కులసంఘ భవనాలు గ్రామస్థాయిలోనా లేక మండల స్థాయిలోనా నియోజకవర్గ స్థాయిలోనా అనేది ఏదీ చెప్పడం లేదని, స్పష్టత లేకుండా కుల సంఘాలకు శిలా ఫలకాలు వేసి ఆ సంఘాల్లో లొల్లి పెట్టించడమే మంథని ఎమ్మెల్యే ఆలోచన అని ఆయన అన్నారు. పోచమ్మగుడి ప్రాంతంలో భవనాలు నిర్మించాలంటే ముందుగా వాగుకు సీసీవాల్స్ కట్టి రక్షణ ఉందని తేలిన తర్వాతనే శంఖుస్థాపనలు చేయాల్సి ఉండగా ఆ దిశగా చేయలేదన్నారు. ఓట్లు వస్తనే ఇవన్నీ మంథని ఎమ్మెల్యేకు గుర్తుకు వస్తాయని, రెండేళ్ల కాలంలో కులసంఘ భవనాలు ఎందుకు గుర్తుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. కేవలం ఓట్లు మాత్రమే దుద్దిళ్ల కుటుంబానికి కావాలని, ప్రజలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని తేలిందన్నారు. అంతేకాకుండా బీద కులాలన్నింటిని ఊరి బయటపడేసి వాళ్లకు కావాల్సిన కుల సంఘాలకు మాత్రం మంథనిలో చోటు ఇచ్చారని, అంటే ఇక్కడ కులవివక్ష చూపినట్లే కదా అని అన్నారు. కాపు కుల సంఘానికి కూచిరాజ్‌పల్లి వద్ద కేటాయింపు చేశారని ఆయన వివరించారు. కులాలు లేవని అంటూనే వివక్ష చూపిస్తున్నాడని ఆయన అన్నారు. ఇప్పటికే 420హమీల చైర్మన్‌గా మంథని నియోజకవర్గాన్ని దాటి రాష్ట్రాన్ని మోసం చేస్తున్నాడని, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ పక్కన చేరి రాష్ట్రం దాటి దేశాన్ని సైతం మోసం చేస్తాడని ఆయన విమర్శించారు. శిలాఫలకాలు వేసినవన్నీ కులసంఘాల భవనాల కోసం కాదని అవన్నీ ఓట్ల సంఘ భవనాలని ఆయన ఎద్దేవా చేశారు. సమాజం మేల్కొనే వరకు ప్రజలను అప్రమత్తం చేయడంలో అలసత్వం వహించకుండా నా పాత్రను పోషిస్తానని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్ర ఖజానాలో పైసాలేవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓవైపు మొత్తుకుంటుంటే నగర అభివృద్ధి సంస్థ పేరిట నిధులు ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే బిల్లులు రాక ఎంతో మంది కాంట్రాక్టర్‌లు పనులు మధ్యలోనే ఆపేస్తున్నారని ఆయన వివరించారు,. ఇప్పటికైనా కుల సంఘాల నాయకులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మాటలకు మోసపోవద్దని, ఈనాడు శిలాఫలకాలు వేసి మున్సిపల్ ఎన్నికల పూర్తయ్యాక మిమ్మల్ని పట్టించుకోడని, మళ్లీ ఎన్నికలు వచ్చాకనే మరోరూపంలో వచ్చి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తాడని తెలిపారు. మోసాలకు మారుపేరు అబద్దాలకు నిలువెత్తు సాక్ష్యం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అని ఆదారాలతో సహ ఈ సమాజం ముందు చూపుతున్నానని, మనం ఎప్పటి వరకు చైతన్యవంతులం కామో అప్పటి వరకు ఓట్ల కోసం మోసం చేస్తూనే ఉంటాడని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా మయూర్ అశోక్





గుంటూరు(ప్రశ్న న్యూస్) నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా కె.మయూర్ అశోక్ శనివారం బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ ఏ.తామీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందల్ మర్యాదపూర్వంగా కలిసి, నగర అభివృద్ధి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. తొలుత కమిషనర్ చాంబర్ లో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు, అధికారులు, సిబ్బంది, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, సీనియర్ సిటిజన్స్, ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని అన్ని రంగాల్లో సమగ్రమైన అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఒక్కరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటామన్నారు. అనంతరం జరిగిన విభాగాధిపతుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం చివరికి వస్తున్నందున పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సోమవారం నుండి ప్రతి విభాగం సమగ్ర సమీక్ష చేస్తామని, అందుకు తగిన విధంగా సమాచారం సిద్ధం చేయాలన్నారు.

# కేంద్ర సాయుధ పోలీస్ బలగాలకు యువ ఫౌండేషన్ అభ్యర్థుల ఎంపిక - జిల్లాకు గర్వకారణం

**- దేశం కోసం పని చేయడం ప్రతి పౌరుడి ప్రథమ బాధ్యత**

**- యువ ఫౌండేషన్ అధ్యక్షులు : గొడిశెల తిరుపతి గౌడ్**

**- దేశ సేవకు సైనికులను తయారు చేయడమే నా సంతృప్తి**

**- యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు : గొడిశెల రాజశేఖర్ గౌడ్**

**- దేశ సేవే లక్ష్యంగా కొనసాగుతున్న "యువ ఫౌండేషను ఉచిత శిక్షణ**





వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణానికి చెందిన "యువ ఫౌండేషను ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ పొందిన యువకులు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలకు ఎంపిక కావడం జిల్లావ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వేములవాడ పట్టణానికి చెందిన రాహుల్ సిఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) కు, బోయినిపల్లి మండలానికి చెందిన నిఖిల్ ఎస్ఎస్బీ (సశస్త్ర సీమా బల్) కు ఎంపికై జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటారు.ఈ సందర్భంగా యువ ఫౌండేషన్ అధ్యక్షులు గొడిశెల తిరుపతి గౌడ్ మాట్లాడుతూ---దేశం కోసం పని చేయడం ప్రతి భారత పౌరుడి ప్రథమ బాధ్యత అని అన్నారు. కేంద్ర సాయుధ బలగాల్లో చేరాలనే లక్ష్యంతో యువత క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులకు ఉచిత శిక్షణ అందించి, దేశ రక్షణలో భాగస్వాములను చేయడమే యువ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ మాట్లాడుతూ- ఎంపికైన యువకులు ఎంతో కష్టపడి, శారీరక దృఢత్వం,మానసిక ధైర్యంతో శిక్షణను పూర్తి చేసి ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. దేశ సేవకు సైనికులను తయారు చేయడం తనకు అపారమైన సంతృప్తిని ఇస్తుందని, యువతకు తనవంతు సహకారం అందిస్తూ సరైన మార్గనిర్దేశంతో తీర్చిదిద్దడం గర్వంగా భావిస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో మరింత మంది యువకులను కేంద్ర సాయుధ పోలీస్ బలగాలకు పంపే లక్ష్యంతో శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చుతూ దేశ ఋణాన్ని తీర్చుకునే విధంగా యువతను ప్రోత్సహిస్తామని రాజశేఖర్ వెల్లడించారు. ఈ విజయంతో జిల్లాలోని యువతలో దేశ సేవ పట్ల కొత్త ఉత్సాహం నెలకొంది.

# రోహిత్ వేముల చట్టం తీసుకురావాలి

**హైదరాబాద్,** తెలంగాణకు చెందిన రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల వర్ధంతి వేళ కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సంచలన ట్వీట్ చేశారు. ఆయన మృతి చెంది పదేళ్లు అవుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ ఇలాంటి వాటి నివారణకు కచ్చితంగా రోహిత్ వేముల పేరుతో చట్టం రావాలని ఆకాంక్షించారు. ఇన్ని చట్టాలు, ఇంత అభివృద్ధి సాధిస్తున్నా నేటికీ వారి పట్ల వివక్ష ఇంకా పోలేదని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి చోట ఇదే పరిస్థితి కనిపిస్తోందని ఎక్స్ వేదికగా చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ ఎక్స్‌లో ఏం పోస్టు చేశారంటే..." ఈ రోజు రోహిత్ వేముల మరణించి 10 సంవత్సరాలు పూర్తయింది. కానీ రోహిత్ సంధించిన "ఈ దేశంలో కలలు కనే హక్కు అందరికీ సమానమేనా?" అనే ప్రశ్న ఇప్పటికీ మన గుండెల్లో ప్రతిధ్వనిస్తోంది. అని అన్నారు. సమాజంలో ఎదురైన వివక్షే రోహిత్ లాంటి వ్యక్తుల పాలిట విషంగా మారుతుందన్నారు రాహుల్. మంచి చదువులు చదివి దేశాన్ని ఉద్ధరించాలనే ఆ వ్యక్తి ఆలోచనను చిదిమేసిందని మండిపడ్డారు. "రోహిత్ చదువుకోవాలనుకున్నాడు. విజ్ఞాన శాస్త్రం, సమాజం, మానవత్వాన్ని అర్థం చేసుకుని ఈ దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్లాలని అనుకున్నాడు. కానీ దళితుడైనందున ఈ వ్యవస్థ ఆ వ్యక్తిని ముందుకు సాగనివ్వలేదు. వ్యవస్థాగత వివక్ష, సామాజిక బహిష్కరణ, రోజువారీ అవమానాలు, కులగర్వంతో కూడిన భాష, అమానవీయ ప్రవర్తన ? ఈ విషమే ఒక ఆశాజనకమైన యువకుడి ఆత్మగౌరవాన్ని హరించి, అతన్ని ఒంటరిని చేసి, ఆత్మహత్యకు పురికొల్పింది."రోహిత్ చనిపోయిన పరిస్థితులు ఎలా ఉన్నాయో, ఇప్పుడు కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని రాహుల్ అభివర్ణించారు. ఇప్పటికే కులమే అన్నింటిలో అతి పెద్ద ప్రవేశ పత్రమని అభిప్రాయపడ్డారు. " మరి ఈ రోజు? దళిత యువత పరిస్థితి ఏమైనా మారిందా? క్యాంపస్‌లో అదే చిన్నచూపు, హాస్టల్‌లో అదే ఒంటరితనం, తరగతి గదిలో అదే హేళన, ఆపై అదే హింస – కొన్నిసార్లు అదే మరణం. ఎందుకంటే ఈ దేశంలో కులమే ఇప్పటికీ అతిపెద్ద ప్రవేశ పత్రం." అని ఘాటుగా బదులిచ్చారు. కులం పేరుతో జరిగే అరాచకాలు ఆగాలని రాహుల్ గాంధీ ఆకాంక్షించారు. "అందుకే రోహిత్ వేముల చేసిన పని కేవలం ఒక నినాదం కాదు, అది ఒక అవసరం. తద్వారా విద్యా సంస్థలలో కుల వివక్ష ఒక నేరంగా మారాలి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి, ఏ విద్యార్థినైనా అతని కులం పేరుతో వేధించే, అణచివేసే బహిష్కరించే స్వేచ్ఛ అంతం కావాలి." అని ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. ఈ పోరాటాలు కేవలం రాజకీయాల కోసం కాదని, ప్రతి అవకాశం కోసం జరగాలని రాహుల్ అభిప్రాయపడ్డారు. "ఈ పోరాటం కేవలం పార్లమెంటు కోసం కాదు. ఈ పోరాటం క్యాంపస్‌ది, యువతది, మనందరిది. దళిత యువత – మీ గొంతు వినిపించండి, సంఘటితం అవ్వండి, ఒకరికొకరు తోడుగా నిలబడండి. డిమాండ్ చేయండి: రోహిత్ వేముల చట్టాన్ని వెంటనే అమలు చేయండి. వివక్ష వ్యతిరేక చట్టం ఇప్పటికీ అవసరం. "అని నినదించారుకాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కులవివక్షతో జరిగే దాడుల నివారణకు చట్టం తీసుకురాబోతున్నట్టు రాహుల్ ప్రకటించారు. తెలంగాణ, కర్ణాటకలో ఈ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. "కర్ణాటక. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా అమలు చేసే ప్రక్రియలో ఉన్నాయి. మాకు న్యాయమైన, మానవత్వంతో కూడిన, సమానమైన భారతదేశం కావాలి – అక్కడ ఏ దళిత విద్యార్థి కూడా తన కలలకు తన ప్రాణాలను మూల్యంగా చెల్లించాల్సిన అవసరం ఉండకూడదు. రోహిత్, నీ పోరాటం మా బాధ్యత." అని తెలిపారు.

# ఆయన శ్రీరాముడు...

**మహబూబ్ నగర్,** రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన అత్యంత భావోద్వేగంగా మాట్లాడుతూ, కోమటిరెడ్డిని 'శ్రీరాముడి'తో పోల్చారు. ఒక దేవుడి లాంటి వ్యక్తిపై ఇలాంటి నీచమైన ప్రచారాలు చేయడం చూస్తుంటే రక్తం మరుగుతోందని, ఈ బాధతో తాను గత మూడు రోజులుగా తిండి కూడా తినలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సాగుతున్న ఈ కుట్రల వెనుక ఎవరున్నారో త్వరలోనే తేలుతుందని ఆయన హెచ్చరించారు.మంత్రిపై వస్తున్న ఆరోపణలను సాంకేతికంగాను, వ్యక్తిగతంగాను అనిరుధ్ రెడ్డి తిప్పికొట్టారు. మంత్రికి గత కొంతకాలంగా ఉన్న గొంతు సమస్య వల్ల ఆయన మాటలో వచ్చే మార్పులను ఆసరాగా చేసుకుని, కొందరు పనిగట్టుకుని అపనిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి కోమటిరెడ్?డ దాపరికం తెలియదు, కనీసం ఆయన మొబైల్‌కు లాక్ కూడా ఉండదు. అంతటి నిప్పు లాంటి మనిషిపై బురద చల్లడం దారుణం అని పేర్కొన్నారు. తాను కోమటిరెడ్డికి వీరాభిమానినని, ఆయన బావిలో దూకమన్నా దూకడానికి సిద్ధంగా ఉన్నానని, ఆయన కోసం ప్రాణాలైనా ఇస్తానంటూ తన విధేయతను చాటుకున్నారు.ప్రస్తుతం ఈ వ్యవహారంపై అధికారికంగా విచారణ జరుగుతోందని, త్వరలోనే అసలు నిజాలు బయటకు వస్తాయని అనిరుధ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ప్రతిపక్షాలు లేదా గిట్టని వారు ఇలాంటి చిల్లర వేషాలు వేస్తున్నారని, ఇలాంటి కుతంత్రాలకు కాంగ్రెస్ శ్రేణులు భయపడవని స్పష్టం చేశారు. మంత్రికి పార్టీ మొత్తం అండగా ఉంటుందని, విచారణలో ఆయన నిర్దోషిగా తేలుతారని ధీమా వ్యక్తం చేశారు. ఒక మేరునగ ధీరుడిపై జరుగుతున్న ఈ దాడిని ప్రజలు కూడా గమనిస్తున్నారని, తప్పుడు ప్రచారం చేసే వారికి కాలమే సమాధానం చెబుతుందని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు.

**కోమటిరెడ్డిపై ఏం ప్రచారం జరుగుతోందంటే?** మంత్రి , మరో మహిళా ఐఏఎస్ అధికారితో సన్నిహితంగా ఉంటున్నారని ఓ వార్తా చానల్ లో వార్తా కథనం ప్రసారం అయింది. ఆ మంత్రి కోమటిరెడ్డేనని ప్రచారం జరిగింది. దీంతో కోమటిరెడ్డి మీడి ముందుకు వచ్చి.. తన ఆరోగ్యంపై కావాలనే కొందరు కుట్రపూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారని, ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తిపై ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం సరికాదని ఆయన మండిపడ్డారు. ఈ విషయంలో నిజానిజాలు నిలకడ మీద తెలుస్తాయని, తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలని చూసే వారికి ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు. తన కుమారుడు చనిపోయినప్పుడే తానుసగం చనిపోయానని.. ఇప్పుడు ఇలాంటి ప్రచారాలు చేసే బదులు విషమిచ్చి చంపేయాలన్నారు. ఆయన సీరియస్ కావడంతో ప్రభుత్వం ఈ అంశంలో విచారణకు సిట్ ను నియమించింది. ముగ్గురు జర్నలిస్టుల్ని అరెస్టుచేయడంతోపాటు పెద్ద ఎత్తున యూట్యూబ్ చానళ్లకు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశం దుమారం రేపుతోంది. అందుకే కోమటిరెడ్డికి మద్దతుగా అనిరుథ్ రెడ్డి స్పందించారు.

# మొదటిసారి ముంబైలో బీజేపీ పీఠం

**ముంబై,** మూడు దశాబ్దాల తర్వాత ముంబై రాజకీయాల్లో పెను మార్పు వచ్చింది. దేశంలోని అత్యంత ధనిక మున్సిపల్ కార్పొరేషన్ అయిన బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (ఃఓఅ) ఇప్పుడు బీజేపీ పాలనలో ఉంది. మహా యుతి కూటమి మెజారిటీ మార్కును దాటింది. ముంబైలో తొలిసారిగా మేయర్ పదవిని చేపట్టే స్థితికి బీజేపీ చేరుకుంది. మరోవైపు, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా తన పనితీరుతో గౌరవాన్ని కాపాడుకున్నారు. మరోవైపు, ఠాక్రే సోదరులకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది, అయితే అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ంఎఓఎఓ అందరినీ ఆశ్చర్యపరుస్తూ దూసుకుపోయింది.227 మంది సభ్యులున్న ఃఓఅ సభలో మెజారిటీ సాధించడానికి 114 సీట్లు అవసరం. శుక్రవారం నాడు మహా యుతి ఈ సంఖ్యను దాటగలిగింది. బీజేపీ 89 సీట్లు గెలుచుకోగా, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 29 సీట్లు గెలుచుకుంది. ఈ విధంగా, కూటమి స్వల్ప ఆధిక్యాన్ని కలిగి ఉంది, అయితే పెద్ద నిర్ణయాలు తీసుకోవడానికి బీజేపీ షిండే వర్గంపై ఆధారపడవలసి ఉంటుంది.

**బీజేపీకి ముంబై మేయర్ పదవి** బీజేపీ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ మాట్లాడుతూ ముంబై మేయర్ బీజేపీకి చెందినవారేనని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, పదవి కంటే ముంబై ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం తనకు ముఖ్యమని అన్నారు. అయితే, షిండే వర్గం ముఖ్యమైన పదవులను, ముఖ్యంగా స్టాండింగ్ కమిటీని కోరుకునే అవకాశం ఉంది.ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఓఔో కలిసి 71 సీట్లు గెలుచుకున్నాయి. ఉద్ధవ్ వర్గం 65 సీట్లు, ఓఔో 6 సీట్లు గెలుచుకున్నాయి. దాదర్, పరేల్, లాల్‌బాగ్, వర్లీ, శివ్డీ వంటి ముంబైలోని సాంప్రదాయ మరాఠీ ప్రాంతాల్లో ఠాక్రే కుటుంబం పట్టు నిలుపుకుంది. వర్లీలో షిండే వర్గం అభ్యర్థి ఓడిపోయారు. అయితే, థానే, నవీ ముంబై వంటి ప్రాంతాల్లో ఈ కూటమి ప్రభావం చూపించలేకపోయింది.ఎన్నికల ఫలితాల తర్వాత ఏక్‌నాథ్ షిండే బీజేపీకి బలమైన మిత్రుడిగా ఎదిగారు. ఆయన నేతృత్వంలోని శివసేన 29 సీట్లు గెలుచుకోగా, ఠాక్రే వర్గం కంటే తక్కువ సీట్లు వచ్చాయి, కానీ అధికారం తాళం చెవి మాత్రం వారి చేతుల్లోనే ఉన్నట్లు కనిపిస్తోంది. ఇది అజిత్ పవార్ రాజకీయ ప్రాముఖ్యతపై కూడా ప్రశ్నలు లేవనెత్తింది.ఈ ఎన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ఓఎఓ అత్యంత ఆశ్చర్యకరమైన పనితీరు కనబరిచింది. పార్టీ తన సీట్లను 2 నుంచి 8కి పెంచుకుంది. మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓఎఓ, సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌కు భారీ నష్టం కలిగించాయి. ఓవైసీ చేసిన వ్యాఖ్యల ప్రభావం మైనారిటీ ఓట్లపై పడిందని భావిస్తున్నారు.ఈసారి కాంగ్రెస్ మహా వికాస్ అఘాడి నుంచి విడిపోయి ఎన్నికల్లో పోటీ చేసింది. పార్టీ 24 సీట్లు గెలుచుకుంది, ఇది 2017తో పోలిస్తే తక్కువ. కూటమితో సంబంధం లేకుండా ఉండటం ద్వారా ఉత్తర భారతీయ, ముస్లిం ఓట్లను కాపాడుకున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అయితే, ంఎఓఎఓ ఆధిక్యం కాంగ్రెస్‌కు కూడా నష్టం కలిగించింది.

**'ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం' ప్రభావం** విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఓటర్లు కేంద్రం, రాష్ట్రం, నగరంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉండాలన్న బీజేపీ నినాదానికి మద్దతు ఇచ్చారు. బీజేపీ హిందుత్వ, అభివృద్ధి ఎజెండా ఠాక్రే వర్గం చేస్తున్న మరాఠీ అస్మితా రాజకీయాలపై ప్రభావం చూపింది. బీజేపీకి వివిధ వర్గాల మద్దతు లభించింది.**యుద్ధం ఇప్పుడే ప్రారంభం** మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయంతో తమను నిర్వీర్యం చేశామని భావిస్తున్న బీజేపీ నేతలకు అది ఎప్పటికీ సాధ్యం కాదని శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే స్పష్టం చేశారు. యుద్ధం ఇప్పుడే మొదలైందని, ఇది ముగింపు కాదని ఆయన ఉద్ఘాటించారు. బీజేపీ కుట్రలను త్వరలోనే బయటపెడతామని అన్నారు. ముంబైలో శివసేన (యూబీటీ) నుంచి మేయర్‌ను నియమించాలనేది తన కల అని, అదే నెరవేరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆకాంక్షించారు.స్థానిక ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే బీజేపీ గెలుపొందిందని ఉద్ధవ్ థాకరే ఆరోపించారు.



## ఆరేళ్ల తర్వాత అసలైన పండుగ ఇది..

నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి జంటగా నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసింది.ప్రేక్షకుల నుంచి భారీ స్పందన రావడంతో చిత్రయూనిట్ సక్సెస్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మాత నాగవంశీ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది కూడా పెద్ద హిట్ వచ్చినప్పటికీ ఆశించిన స్థాయి సంతృప్తి మాత్రం దక్కలేదని తెలిపారు. "సినిమా హిట్ అయినా 100 శాతం సాటిస్‌ఫ్యాక్షన్ ఉండలేదు. కానీ ఈసారి మాత్రం 2020లో విడుదలైన 'అలవైకుంఠపురంలో' తర్వాత నాకు అంతటి ఆనందం ఇచ్చిన సంక్రాంతి ఇదే" అని అన్నారు. అలాగే ఈ విజయానికి కారణమైన ప్రేక్షకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నవీన్ పొలిశెట్టి గురించి మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి 1000% సాటిస్ఫై చేసినందుకు.. 2026 జర్నీ సక్సెస్‌ఫుల్‌గా స్టార్ట్ అవ్వటానికి నాకు పూర్తిగా సపోర్ట్, సాయం చేసిన నవీన్ పొలిశెట్టికి థాంక్యూ. ఇలాంటి సంక్రాంతిని మళ్లీ ఇచ్చిన ఆడియెన్స్‌కు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. మీడియా కూడా నా సినిమా సక్సెస్ కావాలని కోరుకుంది. అంతేకాదు.. నా కాంపిటీటర్ ప్రొడ్యూసర్లు కూడా అదే కోరుకున్నారు. వరుసగా రెండు సినిమాలు బోల్తా పడటంతో వాళ్లు అలా అనుకుని ఉండొచ్చు" అని ఎమోషనల్ అయ్యారు. ఇక సినిమా విజయానికి కృషి చేసిన ఫ్యాన్ బాయ్స్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించిన నాగవంశీ.. "గత 72 గంటలుగా మా ఫ్యాన్ బాయ్స్ ఎంతో కష్టపడ్డారు. మరిన్ని లాభాలు తీసుకురండి. వాళ్లందరికీ అదిరిపోయే రిటర్న్ గిఫ్ట్ ఇస్తాను" అంటూ హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## వాళ్లు అలా అనేసరికి నా భార్య చాలా ఫీల్ అయింది..



టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్‌కు ఉన్న ఇమేజ్ మనందరికీ సుపరిచితమే. రీసెంట్‌గా మెగాస్టార్ చిరంజీవి హీరోగా.. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకర వరప్రసాద్ గారు'లో గెస్ట్ అప్పియరెన్స్ ఇచ్చి అదరగొట్టారు. జనవరి 12న విడుదలైన ఈ చిత్రం తొలి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుని, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. కలెక్షన్ల పరంగా కూడా సినిమా రోజురోజుకీ కొత్త రికార్డులు నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టిస్తోంది.ఈ విజయం నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్, అనిల్ రావుపూడి కలిసి ఇచ్చిన ఇంటర్వ్యూ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో వెంకటేష్ వెంకీ గౌడ అనే రోల్‌లో కనిపిస్తాడు. దీంతో అప్పటి నుంచి వెంకీను సోషల్ మీడియాలో తన అభిమానులు 'వెంకీ గౌడ' అంటూ పిలుస్తున్నారు. ఇక దీనిపై తాజాగా స్పందించిన వెంకటేష్ షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఆయన మాట్లాడుతూ.. 'అందరూ నన్ను వెంకీ గౌడ అని పిలుస్తున్నారు. కానీ ఒకసారి ఎవరో మా ఆవిడను 'నీరజ గౌడ' అని పిలిచారట. పాపం ఆమెకు చాలా ఎంబారసింగ్‌గా అనిపించి బాగా ఫీలయ్యింది' అంటూ నవ్వుతూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆయన చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

## కొడుకుతో మెగా కపుల్..



మెగా కపుల్ వరుణ్ తేజ్-లావణ్య త్రిపాఠిల గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. 'మిస్టర్', 'అంతరిక్షం' సినిమాల్లో జంటగా నటించిన వీరు ఆ టైమ్‌లో ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది.అయితే ఈ విషయాన్ని బయట పడకుండా సీక్రెట్‌గా లవ్ చేసుకుని డైరెక్ట్ ఎంగేజ్‌మెంట్ ఫొటోస్‌తో ఫ్యాన్స్‌కు బిగ్ షాకిచ్చారు. అలా సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపిన ఈ జంట నవంబర్1,2023లో మ్యారేజ్ చేసుకున్నారు. అయితే ఈ జంటకు 2025, సెప్టెంబర్‌లో మగబిడ్డ కూడా జన్మించాడు.దీంతో వీరిద్దరు తల్లిదండ్రులుగా ప్రమోషన్స్ పొందారు. అయితే బాబుకు వాయువ్ తేజ్ కొణిదెల అని పేరు పెట్టగా.. అతని ఫేస్‌ను మాత్రం ఇప్పటి వరకు రివీల్ చేయలేదు. అయితే తాజాగా ఈ జంట తమ కుమారుడితో సంక్రాంతి వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. వైరల్ అవుతున్న పిక్స్‌లో సాంప్రదాయ దుస్తుల్లో వరుణ్-లావణ్య తమ చిట్టి తండ్రి వాయువ్‌ను ఎత్తుకొని దిగిన ఫొటోలు మెగా ఫ్యాన్స్ మనసులు గెలుచుకుంటున్నాయి. అలాగే తమ ఫ్యామిలీతో దిగిన ఫొటోలు కూడా పంచుకున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పిక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. వీటిని చూసిన నెటిజన్లు క్యూట్ మెగా ప్రిన్స్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## నటి శారదకు మరో ప్రతిష్టాత్మక అవార్డు



దక్షిణ భారత సినీ రంగంలో అర్ధశతాబ్దానికి పైగా సేవలందించిన ప్రముఖ నటి శారదకు కేరళ ప్రభుత్వం ప్రతిష్టాత్మక డానియల్ అవార్డు ప్రకటించింది.2026 సంవత్సరానికి గాను ఈ అవార్డును కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్‌లో భాగంగా జీవన సాఫల్య గౌరవ అవార్డు రూపంలో అందజేయనున్నారు. మలయాళం, తమిళం, తెలుగు సహా పలు భాషల్లో 50 ఏళ్లకు పైగా నటిస్తూ వందలాది సినిమాల్లో విభిన్నమైన పాత్రలు పోషించిన శారద.. ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. మహిళా సమస్యలు, సామాజిక అంశాలపై బలమైన పాత్రలు చేయడమే కాకుండా, తన నటనతో ఎన్నో తరాలకు ఆదర్శంగా నిలిచారు. ఈ అవార్డు ద్వారా ఆమె సినీ జీవితానికి, కళాపరమైన ప్రతిభకు, సమాజానికి చేసిన సేవలకు గానూ కేరళ ప్రభుత్వం అందిస్తున్న చిరు సత్కారం అని అభిప్రాయపడింది. ఈ అవార్డుతో పాటు నగదు బహుమతి, శాలువా, సర్టిఫికెట్ అందజేస్తారు. ఇప్పటికే జాతీయ అవార్డు, నంది అవార్డు, ఫిల్మ్‌ఫేర్ వంటి అనేక గౌరవాలు పొందిన శారదకు ఈ డానియల్ అవార్డు మరో గొప్ప గుర్తింపుగా నిలవనుంది.

## దుస్తులు మాత్రమే స్వేచ్ఛ కాదు



'స్వేచ్ఛలో దుస్తులు భాగం.. కానీ, దుస్తులు మాత్రమే స్వేచ్ఛ కాదు' అని సినీనటుడు హర్షవర్ధన్ అన్నారు. కొన్ని రోజులుగా ఇండిస్ట్రీలో చర్చనీయాంశమైన సినీ నటుడు శివాజీ కామెంట్స్‌పై హర్షవర్ధన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రస్తుతం హర్ష కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సున్నితమైన విషయాన్ని బాగా వివరించారంటూ సోషల్ మీడియాలో హర్షవర్ధన్‌కు మంచి సపోర్ట్ వస్తుంది. హర్షవర్ధన్ మాట్లాడుతూ ? 'దొంగల మనసు మార్చే కన్నా.. ఇంటికి తాళం వేసుకోవడం ఉత్తమం. అది నా చేతిలో ఉన్న పని. నా ఇంట్లో వాళ్లకు జాగ్రత్తగా ఉండండి అని చెప్పడం నాకు సులభం. అంతేకానీ, దొంగల్లారా ఆలోచించండి.. నేను లేని సమయంలో ఒంటరిగా ఉన్న నా వాళ్లపై దాడి చేయకండి అని దొంగలకు చెప్పడం కష్టం. గత కొన్ని రోజులుగా సాగుతోన్న అంశంపై ఆలోచిస్తే ఒక విషయం అర్థమవుతుంది. రెండు టాపిక్‌లను ఎప్పుడూ కలపకూడదు. స్వేచ్ఛ గురించి మాట్లాడితే దానిమీదే ఫోకస్ చేయాలి.. దుస్తుల గురించి అయితే వాటి గురించే మాట్లాడాలి. మంచి ఉద్దేశంతో ఏదైనా చెప్పాలనుకున్నప్పుడు మాట్లాడేతీరు సరిగ్గా లేకపోతే వాళ్లు శివాజీ, అనసూయలు అవుతారు. శివాజీ మాట్లాడిన తీరు మాత్రమే తప్పు' అని అన్నారు. 'స్వేచ్ఛ అనే దానిలో చాలా రకాలు ఉంటాయి. చదువు, బంధాలు, మనకు కావాల్సిన ఆహారం తినడం, మనం చూడాలనుకున్న స్థలాలకు వెళ్లడం.. ఇవన్నీ స్వేచ్ఛలో భాగమే. ఇందులోనే మనకు కావాల్సినట్లు దుస్తులు వేసుకోవడం కూడా ఉంది. కేవలం మోడ్రన్ దుస్తులు ధరించడం మాత్రమే స్వేచ్ఛ కాదు. వాటి గురించి మాట్లాడే సమయంలో స్వేచ్ఛ అనే పదాన్ని వాడకూడదు. మనం ఉంటున్న ప్రదేశాన్ని బట్టి కూడా మన డ్రెస్సింగ్ ఆధారపడి ఉంటుంది " అని హర్షవర్ధన్ చెప్పారు.

## అలాంటి స్క్రిప్ట్‌లు ఎవరూ తీసుకురావట్లేదు



ఇటీవల 'పరాశక్తి'తో పలకరించారు హీరో శివకార్తికేయన్. సుధా కొంగర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. ఇందులో వినోదాత్మక సన్నివేశాలు లేవని అందుకే హిట్ కాలేదని కొందరు కామెంట్స్ చేశారు. తాజాగా ఈ విషయంపై శివకార్తికేయన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తన వద్దకు ఎవరూ ఫుల్‌లెంగ్త్ కామెడీ స్క్రిప్ట్‌లు తీసుకురావడం లేదని అసంతృప్తి వ్యక్తంచేశారు. "ఈ మధ్య నా వద్దకు హాస్యానికి ప్రాధాన్యం ఉన్న కథలు రావడం లేదు. కామెడీ సినిమాలు ఎందుకు చేయడం లేదని అందరూ అడుగుతున్నారు. కానీ, ఎవరూ అలాంటి స్క్రిప్ట్‌లు తీసుకురావడం లేదు. బడ్జెట్‌తో సహా ఎన్నో అంశాలు దీంతో ముడిపడి ఉంటాయని నేను అర్థం చేసుకోగలను. 'పరాశక్తి', 'అమరన్' లాంటి సినిమాలు నాలోని వేరే కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేశాయి. వరుసగా ఇలాంటి చిత్రాల్లో నటించడం వల్ల నేను ఎంటర్‌టైనర్‌లు చేయడం మిస్ అవుతున్నాను. ప్రస్తుతం పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రానికి కథను ఎంచుకునే పనిలో ఉన్నా. త్వరలోనే దీనిపై ప్రకటన చేస్తా" అని శివకార్తికేయన్ తెలిపారు. పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామా 'పరాశక్తి' ప్రకటించిన నాటినుంచి వివాదాల్లో చిక్కుకుంది. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని జనవరి 10న ప్రేక్షకుల ముందుకువచ్చింది. అయితే, ఉద్దేశపూర్వకంగా కొందరు దానిపై నెగెటివ్ రివ్యూలు రాశారని అందుకే ఇది ఆదరణను సొంతం చేసుకోలేకపోయిందని చిత్రబృందం పలు సందర్భాల్లో అసహనం వ్యక్తం చేసింది.

## 'మిరాకిల్' ఫస్ట్ లుక్ విడుదల



సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై రమేష్ ఎగ్గిడి - శ్రీకాంత్ మొగదాసు - చందర్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మిరాకిల్'. 'సత్య గ్యాంగ్, ఫైటర్ శివ' చిత్రాల దర్శకుడు ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ సంక్రాంతి కానుకగా ఈరోజు ( జనవరి 16న) విడుదల చేశారు. శ్రీమతి జ్యోత్స్న ఈ చిత్రానికి సహ నిర్మాత. పోరాట సన్నివేశాలతో మొదటి షెడ్యూల్ జరుపుకున్న ఈ చిత్రం రెండో షెడ్యూల్ ఈనెల 22 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరగనుంది! రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బా పటేల్ హీరోయిన్. అక్షర నున్న సుజన మరో హీరోయిన్. సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నాయుడు పెంద్ర విలన్ గా పరిచయమవుతున్నాడు. సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్ గా నటిస్తున్న ఈ చిత్రంలో జనార్ధన్, యోగి కాత్రే, విజయ్ సూర్య, ఇంతియాజ్, సాయిబాబా, దిల్ రమేష్, ఝాన్సీ, సూర్యనారాయణ, శ్రీధర్, శ్రీకాంత్, శివ, ఆమని, హైమావతి, నవ్య (అమ్ము) బెజవాడ మస్తాన్, ఆర్. కుమార్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు! నిర్మాతలు మాట్లాడుతూ.... "సత్యా గ్యాంగ్, ఫైటర్ శివ" చిత్రాలతో దర్శకుడిగా తన సత్తా చాటుకున్న ప్రభాస్ నిమ్మల తన మూడో చిత్రంతో "మిరాకిల్" చేయబోతున్నారు. హెబ్బా పటేల్ గ్లామర్, సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ పోషిస్తున్న కీలక పాత్రలు, ముఖ్యంగా యాక్షన్ బ్లాక్స్ "మిరాకిల్" చిత్రానికి ముఖ్య ఆకర్షణలు కానున్నాయి.

# తెలుగు భాషకు, సంస్కృతికి వన్నె తెచ్చిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు

- ప్రజల మనోభావాలను అనుసరించే ఏ నాయకుడైనా పనిచేయాలి.
- మహానుభావులకు కులం, జాతి, మతం వర్తించవు
- శ్రీ కృష్ణదేవరాయల జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం (ప్రశ్న న్యూస్)** ఆంధ్రభోజ బిరుదాంకితుడు, విజయనగర చక్రవర్తి, సాహితీ సమరాంగణ సార్వభౌమ,కళలకు, సాహిత్యానికి, తెలుగుభాషకు పెద్ద పీట వేసిన చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు,9వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ పాల్గొని శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పౌరుష ప్రతాపాలకు శ్రీకృష్ణదేవరాయలు ప్రతీక అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు ఘనతను చాటిన ధీరోదాత్తుడని కొనియాడారు. ఆయన పాలనలో వీధుల్లో రత్నాలు రాశులుగా పోసి అమ్మేవారని అన్నారు. భువన విజయం నిర్వహించి అష్టదిగ్గజాలనే కవులను పోషించిన మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు కీర్తి తెలుగు జాతి ఉన్నంతవరకు చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. అల్లసాని పెద్దన, నంది తిమ్మన, మహాకవి ధూర్జటి, తెనాలి రామకృష్ణ వంటి కవులు ఆయన పోషణలో తెలుగు భాషకు ఎంతో సేవ చేశారని కీర్తించారు. అటువంటి మహనీయుని గౌరవించుకోవడం మనందరి కర్తవ్యం అన్నారు.మహానుభావులకు కులం, జాతి, మతం వర్తించవని తెలిపారు. ప్రజల మనోభావాలు, ప్రజల అభీష్టాలను అనుసరించే ఏ



నాయకుడైనా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పనిచేసే వారు చరిత్ర హీనులవుతారు. కృష్ణదేవరాయలను అవమానించడం అంటే తెలుగు భాషను అవమానించడమేనని అన్నారు. తెలుగు భాష, సంస్కృతుల గౌరవం పెరిగేలా కృష్ణదేవరాయలను గౌరవించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి
# అండగా టీఎల్ యువసేన సభ్యులు

- రూ.10 వేలు ఆర్థికసాయం అందజేత



**గంగాధర (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా,గంగాధర మండలం,మల్లాపూర్ గ్రామానికి చెందిన కొత్త లచ్చయ్య అనే వ్యక్తి కిడ్నీ సమస్య తలెత్తడంతో ఇటీవల హాస్పిటల్‌లో చేరారు. ఈ విషయాన్ని వారి కుటుంబీకులు ప్రముఖ సామాజిక వేత్త తూడి లచ్చన్నకు తెలియజేయగా, ఆయన తక్షణమే స్పందించి రూ.10 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సహాయ కార్యక్రమంలో టీఎల్ యూత్ సభ్యులు పాల్గొని మానవీయత చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎల్ యువసేన సభ్యులుపిట్టల మనోహర్, కూనవేణి రాజశేఖర్, రాసూరి రవీందర్, పడాల తిరుపతి, కోల మహిపాల్ పాల్గొన్నారు.ఈ సహాయానికి సదరు బాధిత కుంటుంబ సభ్యులు మాట్లాడుతూ అవసర సమయంలో ముందుకొచ్చిన టీఎల్ యూత్ సభ్యుల సేవలు అభినందనీయమని పేర్కొని, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విలాసాగర్ సర్పంచ్ కనుకయ్య నేతృత్వంలో "సీఎం కప అవగాహన ర్యాలీ

- పల్లెల క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో "సీఎం కప
- విలాసాగర్ గ్రామ సర్పంచ్ : ఏనుగుల కనుకయ్య



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో పల్లెల నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడా విజేతలను వెలికితీసే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "సీఎం కప – "టార్చ్ రిలే" కార్యక్రమంలో భాగంగా శనివారం విలాసాగర్ గ్రామంలో క్రీడా స్ఫూర్తిని చాటేలా కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సర్పంచ్ ఏనుగుల కనుకయ్య నేతృత్వం వహించగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏనుగుల కనుకయ్య మాట్లాడుతూ,"గ్రామీణ స్థాయిలో అపార ప్రతిభ దాగి ఉంది. సీఎం కప్ ద్వారా ఆ ప్రతిభకు సరైన వేదిక లభిస్తుంది. క్రీడలు యువతను క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపిస్తాయి. గ్రామాల నుంచే రాష్ట్రం-- దేశాన్ని గర్వపడే క్రీడాకారులు ఎదగాలంటే ప్రతి యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి," అని అన్నారు.అలాగే ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తోందని, మౌలిక వసతులు, శిక్షణ ద్వారా గ్రామీణ క్రీడాకారులకు పూర్తి మద్దతు అందిస్తామని పేర్కొన్నారు. కాగడల ర్యాలీ గ్రామంలో క్రీడా ఉత్సాహాన్ని మరింత పెంచిందని యువత అభిప్రాయపడింది.

## అక్మల్, రోషన్ కుటుంబీకులను
# పరామర్శించిన ఎమ్మెల్యే



పలమనేరు (ప్రశ్న న్యూస్) వీకోట మండలం వైస్ సర్పంచ్ అక్మల్ భాష మరియు విలేఖరి రోషన్ కుటుంబీకులను పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పరామర్శించారు. అక్మల్ తల్లి షహనాజ్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మండల తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అక్మల్ కుటుంబీకులను ఆయన పరామర్శించారు. అదేవిధంగా సీనియర్ పాత్రికేయులు రోషన్ తండ్రి సలీమ్ వారం క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో వారి స్వగృహానికి వెళ్ళి రోషన్ తో పాటు వారి కుటుంబీకులను పరామర్శించారు. ఈ సంతాప కార్యక్రమంలో స్థానిక నాయకులు రాంబాబు, రంగనాథ్, మురుగేష్, శభరీష్, లక్ష్మణ్, అమర్ లతో పాటు మైనారిటీ నాయకులు రూహుల్లా, నాసీర్ , గౌస్ పీర్, మూసా తదితరులున్నారు పాల్గొన్నారు.

# మౌళిక వసతుల కల్పనకి అధిక ప్రాధాన్యత

- కమిషనర్ మయూర్ అశోక్



గుంటూరు( ప్రశ్న న్యూస్) నగర ప్రజలకు మెరుగైన పారిశుద్యం, త్రాగునీటి సరఫరా, మౌళిక వసతుల కల్పనకి అధిక ప్రాధాన్యత ఇస్తామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అన్నారు. శనివారం నగర పాలక సంస్థలోని కమిషనర్ ఛాంబర్ లో నగర కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, నగరంలోని అన్ని ప్రదేశాలలో క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించుటకు కృషి చేస్తామన్నారు. గుంటూరు నగరంలో షుమారు 10 లక్షల మంది జనాభా ఉన్నారని, నగరం సిఆర్డిఏ పరిధిలో కీలక నగరంగా ఉందని, దానికి తగ్గట్టుగానే నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది సహకారంతో గుంటూరు నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ గా భాధ్యతలు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కీ ధన్యవాదాలని, అందుకు తగిన విధంగా నగర అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కృషి చేస్తామన్నారు. గత సంవత్సరం గుంటూరు నగర పాలక సంస్థకు స్వచ్ఛ భారత్, ఎన్ క్యాప్ సిటిగా వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్థల నుండి వివిధ అవార్డులు వచ్చాయని, వాటిని కొనసాగిస్తూ, భవిష్యత్తులో మెరుగైన ర్యాంకింగ్ లు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందించే వివిధ పథకాలను విజయవంతంగా ప్రజలకు అందేలా అమలు చేస్తామన్నారు. గుంటూరు నగరంలో ప్రస్తుతం జరుగుతున్నవివిధ అభివృద్ధి పనులను వేగంగా జరిగేలా, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయుటకు కృషి చేస్తామన్నారు. నగరంలో ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్ తో పాటు ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్ట్ లను నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేసి జాతీయ స్థాయిలో గుంటూరు నగరాన్ని నంబర్ 1 నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు ఈ సందర్భంగా తెలిపారు.

## దేవాలయాల భూముల పరిరక్షణకు
# సత్వర చర్యలు చేపట్టాలి

- జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్



**నంద్యాల (ప్రశ్న న్యూస్)** దేవాలయాలకు చెందిన భూములు ఎలాంటి అక్రమాలకు గురికాకుండా సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఆర్డీఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో దేవాలయ భూముల పరిరక్షణ అంశంపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయ భూముల పరిరక్షణ బాధ్యత సంబంధిత కార్యనిర్వహణాధికారులపై ఉందన్నారు. రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో దేవాదాయ శాఖ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని దేవాలయాల పేర్లు సక్రమంగా నమోదు చేయించుకోవాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా దేవాలయ భూములు అక్రమ ఆక్రమణకు గురైనట్లయితే వెంటనే వాటిని గుర్తించి, తదుపరి సమావేశంలో చర్చించి ఆక్రమణదారులను తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవాదాయ శాఖకు సంబంధించిన భూముల పేర్లను ఆన్లైన్‌లో మ్యూటేషన్ చేయించే విధంగా సంబంధిత మండల తహశీల్దార్లకు సూచనలు జారీ చేయాలని ఆర్డీఓలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, బనగానపల్లె డోన్ ఆర్డీఓ నరసింహులు, ఆత్మకూరు ఆర్డీఓ శివనాగజ్యోతి, దేవాదాయ శాఖ అధికారి మోహన్, జిల్లా రిజిస్ట్రార్‌తో పాటు దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవాలాల్ దేవాలయాన్ని
# రంగారెడ్డి జిల్లాలో నిర్మించాలి



**తార్నాక(ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం నిర్మించదలచిన బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయన్నీ రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలలో 100 ఎకరాలు కేటాయించి, 500 కోట్లతో నిర్మించాలని తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నెలలో నల్గొండ జిల్లా దేవరకొండ పబ్లిక్ మీటింగ్ లో మాట్లాడుతూ బంజరాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని అచ్చంపేట నియోజకవర్గం మద్దిమడుగు వద్ద నిర్మిస్తామని తెలిపారన్నారు.రాష్ట్రంలోని 50 లక్షల బంజారా లంబాడీలకు అనువుగా ఉండేటట్లు రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలలో దేవాలయాన్ని నిర్మిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. లంబాడి ప్రజాప్రతినిధులు అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని, దీనిపై సానుకూలంగా నిర్ణయం తీసుకొని బంజారా లంబాడీల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, జగదంబా మాత దేవాలయాన్ని నిర్మించాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, జనరల్ సెక్రటరీలు విజయ్ నాయక్, నరేష్ నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, కోఆర్డినేటర్ చందులాల్ రాథోడ్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు
# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ : చిందం రమేష్ పిలుపు
- గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్క నాటిన విద్యార్థిని : పొన్నం రుచిత



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని పొన్నం రుచిత గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్క నాటారు. జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని తడగొండ గ్రామంలో వారి ఇంటి ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తడగొండ గ్రామ మాజీ సర్పంచ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిందం రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు అధ్యక్షులు బుర్ర రాజు, బీఆర్ఎస్ నాయకులు, పొన్నం తిరుపతి, కట్ట నర్సింగం, పిట్టల మల్లేశం, పొన్నం శేఖర్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ...మున్సిపాలిటీ వార్డుల మహిళ రిజర్వేషన్ ఖరారు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో... మహిళ రిజర్వేషన్ ఖరారు ప్రక్రియ ని పారదర్శకం గా కలెక్టర్ నిర్వహించారు జిల్లా లోని మెదక్ మున్సిపాలిటీ లోని 32 వార్డు లు, నర్సాపూర్ మున్సిపాలిటీ లోని 15 వార్డుల తూప్రాన్ మున్సిపాలిటీలో 16 వార్డులకు రామాయంపేట మున్సిపాలిటీలో 12 వార్డులకు మహిళ రిజర్వేషన్ ఖరారు లో భాగం గా....మున్సిపాలిటీ లకు సంబంధించి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీ ల డెడికేషన్ కమిషన్ ప్రకారం, ఎస్సీ, ఎస్టీ లది 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను...జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేసారు ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్ , ప్రత్యేక అధికారి సంధ్య,ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతలో హెల్మెట్ కీలక పాత్ర ప్రతి
# ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలి

- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు హెల్మెట్ వినియోగం అత్యంత కీలకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా వ్యక్తిగత భద్రతకు ప్రధాన రక్షణ అని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల చిన్న ప్రమాదం కూడా తీవ్రమైన గాయాలు లేదా ప్రాణాంతక పరిణామాలకు దారితీస్తోందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రోజువారీగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల విశ్లేషణలో, ఎక్కువగా తలకు గాయాల వల్లే ప్రాణాలు కోల్పోతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయని ఎస్పీ తెలిపారు. సరైన నాణ్యత గల ×ూ× మార్క్ ఉన్న హెల్మెట్ ధరించడం ద్వారా తలకు గాయాల తీవ్రతను తగ్గించవచ్చని చెప్పారు. వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు.ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు "ూతీతీఱజవ ూశ్రీఱజవ -- 2026" కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాలలు, గ్రామాలు, ప్రధాన రహదారులపై అవగాహన సదస్సులు, ఫ్లెక్సీలు, ర్యాలీల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నట్లు వివరించారు.ట్రాఫిక్ నియమాలు పాటించని, హెల్మెట్ ధరించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఈ చర్యలు శిక్ష కోసం కాకుండా ప్రజల ప్రాణ రక్షణ కోసమేనని స్పష్టం చేస్తూ, ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించి హెల్మెట్‌ను అలవాటుగా మార్చుకొని సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# నడుమిరిగి పడుకున్నోడితో నాకు శత్రుత్వం ఏంటి.?

## - కేసీఆర్ పై సీఎం రేవంత్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో ఒక్క నీటిపారుదల ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జడ్చర్లలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పాలమూరు ప్రాజెక్టును కూడా గతంలో కాంగ్రెస్ నేతలు సాధించారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే పాలమూరు - రంగారెడ్డి పథకం పనులు వేగవంతం అయ్యాయని అన్నారు. వేల రూపాయలు కాంట్రాక్టర్లకు ఇచ్చి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్లు దండుకుందని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించామని తెలిపారు. తనకు రాజకీయం తెలుసునని, వ్యూహాలు, ఎత్తుగడలు అన్నీ తెలుసునని, ఎవరు ఏ రూపంలో వచ్చినా వారిని అడ్డుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు.

### చర్చించాలని సవాల్ విసిరినా..

శుక్రాచార్యుడు ఫాం హౌస్ లో కూర్చుంటే మారీచుడు, సుబాహువు అసెంబ్లీకి వస్తున్నారని అన్నారు. మక్తల్, నారాయణపేట్, కొడంగల్ ఎత్తిపోతల పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వచ్చాయని గుర్తు చేశారు. పాలమూరు బిడ్డ సీఎం కావడానికి ఆయన మనసు అంగీకరించలేదని తెలిపారు. ఉద్దండపూర్ రైతులకు పరిహారం ఇచ్చి రైతులకు సాయం చేశారా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రాజెక్టులపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలని తాము సవాల్ విసిరినా సభకు రాకుండా ఎగ్గొట్టారని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మంజూరు చేసిన ఒక్క ప్రాజెక్టు అయినా ఈ జిల్లాలో ఉందా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు జిల్లాను బీఆర్ఎస్ అన్యాయం చేసిందని చెప్పారు. నేడు గొప్పలు చెబుతున్న నేతలు నాడు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని కేసీఆర్ ను ప్రశ్నించారా? అని రేవంత్ రెడ్డి నిలదీశారు.

### నాడు పడావ్ పెట్టిన ప్రాజెక్టులను నేడు ఉపయోగపడేలా చేస్తున్నాం

నాడు పడావ్ పెట్టిన ప్రాజెక్టులు నేడు ప్రజలకు ఉపయోగ పడేలా చేస్తున్నామని తెలిపారు. ప్రతి రెండు మూడు నెలలకు తాను ఇక్కడకు వస్తుంటానని, ఎన్నికల తర్వాత రాజకీయాలు లేవని, కేంద్రంతో సఖ్యతతో కొనసాగుతామని, విభేదాలు పెట్టుకోబోమని, తద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మోదీని తాను పదే పదే కలుస్తున్నానంటే అందుకు అభివృద్ధి కోసమో, నిధుల కోసమేనని రేవంత్ రెడ్డి చెప్పారు. ఎన్నికల్లో రాజీ అయ్యేది లేదని, అలాగే అభివృద్ధిలో కూడా రాజీ పడబోమని అన్నారు. నడుమిరిగి ఫామ్ హౌస్ లో పడుకున్నోడిని తాను శత్రువునని ఎలా అనుకుంటానని, ఆయన నిటారుగా లేచి నిలబడి తన మీదకు వచ్చినప్పుడు కదా? శత్రువుగా చూసేది అని రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి అన్నారు.

# యుద్ధం ముగియలేదు.. ఇప్పుడే ప్రారంభమైంది

## - బీజేపీ కుట్రలను త్వరలో బయటపెడతామన్న ఉద్ధవ్



ముంబై (ప్రశ్న న్యూస్) మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయంతో తమను నిర్వీర్యం చేశామని భావిస్తున్న బీజేపీ నేతలకు అది ఎప్పటికీ సాధ్యం కాదని శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే స్పష్టం చేశారు. యుద్ధం ఇప్పుడే మొదలైందని, ఇది ముగింపు కాదని ఆయన ఉద్ఘాటించారు. బీజేపీ కుట్రలను త్వరలోనే బయటపెడతామని అన్నారు. ముంబైలో శివసేన (యూబీటీ) నుంచి మేయర్‌ను నియమించాలనేది తన కల అని, అదే నెరవేరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆకాంక్షించారు. స్థానిక ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే బీజేపీ గెలుపొందిందని ఉద్ధవ్ థాకరే ఆరోపించారు. కుట్రపూరితంగా, అక్రమంగా విజయం సాధించిందని దుయ్యబట్టారు. ముంబైని పూర్తిగా తాకట్టు పెట్టాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల్లో తమ పార్టీ 64 స్థానాలను కైవసం చేసుకుందని గుర్తు చేశారు. 227 స్థానాలున్న బీఎంసీలో బీజేపీ 89 స్థానాలు, శివసేన (షిండే) 27 స్థానాలు, ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) 64 స్థానాల్లో విజయం సాధించాయి.

# ఆరోగ్య సేవల పేరుతో దోపిడీ

**- ఆర్ఎంపీల అక్రమ సంపాదన - గ్రామీణ వైద్యుల పేరుతో అక్రమ వ్యాపారం - లక్షాధికారులు--కోటీశ్వర్లుగా మారుతున్న ఆర్ఎంపీలు ద**

**- రిఫరల్ కమీషన్ల కోసం ఆసుపత్రులకు ఆర్ఎంపీల కుమ్మక్కు - ప్రజల ప్రాణాలకంటే లాభాలే ముఖ్యం, గ్రామీణ వైద్య వ్యవస్థలో చీకటి కోణం**

**- ప్రభుత్వ డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వహించడంలో విఫలం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ వైద్యులు (ఆర్ఎంపీలు)గా చలామణి అవుతున్న చాలా మంది, అతి తక్కువ కాలంలోనే లక్షాధికారులు, కోటీశ్వర్లుగా మారిపోతుండడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. ప్రభుత్వ గుర్తింపు లేకుండా, వైద్య అర్హతలు లేనప్పటికీ గ్రామీణ ప్రజల నమ్మకాన్ని ఆసరాగా చేసుకొని కొందరు ఆర్ఎంపీలు అక్రమ వైద్య వ్యాపారాన్ని లక్షల నుంచి కోట్ల రూపాయల స్థాయికి తీసుకెళ్లారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రులతో చేతులు కలిపి భారీగా కమిషన్లు దండుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.




### ఆరోగ్య సేవల ముసుగులో ధన దాహం..

గ్రామాల్లో ఏ చిన్న అనారోగ్యమైనా ప్రజలు ముందుగా ఆశ్రయించేది ఆర్ఎంపీలనే. ఇదే పరిస్థితిని అవకాశంగా మలుచుకున్న వారు, సేవ కన్నా స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. జ్వరాలు,గాయాలు,కడుపు నొప్పులు,గర్భిణుల సమస్యలు వంటి వాటిని కూడా భయానకంగా చిత్రీకరిస్తూ,పట్టణాలు, నగరాల్లోని ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. ప్రైవేట్ ఆసపత్రుల మాయలో పడి ప్రజలు ఆరోగ్యపరంగా ఆర్థికంగా దేవుని నష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్ల నిర్లక్ష్యంతో పాటు సరేనా వైద్యం చేయకపోవడం, డాక్టర్లు అందుబాటులో ఉండకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రజలు వెళ్లలేకపోతున్నారు.



### రిఫరల్స్ వెనుక లక్షలు /కోట్ల కమిషన్ల మాఫియా

చాలా మంది ఆర్ఎంపీలు ముందే ఒప్పందం కుదుర్చుకున్న ఆసుపత్రులకు మాత్రమే రోగులను తరలిస్తున్నారన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఒక్కో రోగిపై అడ్మిషన్‌కు కమిషన్ స్కాన్లు, టెస్టులపై శాతం శస్త్రచికిత్సలపై భారీ వాటా ఇలా నెలకు లక్షల్లో, ఏడాదికి కోట్లలో ఆదాయం అక్రమంగా సమకూరుతోందని తెలుస్తోంది. అందుకే కొందరు ఆర్ఎంపీలు కొద్ది సంవత్సరాల్లోనే భవనాలు, కార్లు, భూములు కొనుగోలు చేస్తూ ఆర్థికంగా బలపడుతున్నారని గ్రామాల్లో చర్చ నడుస్తోంది.

### ప్రాణాల కంటే లాభాలకే ప్రాధాన్యం..

అర్హతలు లేని చేతుల్లో చికిత్స పొందుతూ పేద కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయి. చిన్నచిన్న వ్యాధులకు కూడా అవసరం లేని చికిత్సలతో ఆర్థికంగా కుంగిపోతున్నాయి. ఇష్టారాజ్యగా యాంటీబయాటిక్స్ ఉపయోగించడంతో కొన్ని సందర్భాల్లో ప్రాణ నష్టం కూడా సంభవిస్తోంది.

అయిన బాధ్యత వహించాల్సిన వ్యవస్థలు మౌనం పాటిస్తున్నాయనే విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. నగరాలలో కూడా ఈ పరిస్థితి ఇంకా ఉందంటే ఆరోగ్యశాఖ ఉన్నత అధికారుల నిర్లక్ష్యం ఎంత తీవ్రస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

### అక్రమ వైద్యంపై కళ్లుమూసిన యంత్రాంగం..

ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో నిషేధిత మందులు, ఇంజెక్షన్లు, డ్రిప్పులు నిర్బంధం లేకుండా వాడుతున్నా, తనిఖీలు అరుదుగా మారాయి. అప్పుడప్పుడూ దాడులు జరిగినా, అవి కేవలం నామమాత్ర చర్యలుగానే మిగులుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు ప్రజా ప్రతినిధులు యజమానులు కావడంతో వాటిపై చర్యలకు అధికారులు జగ్గుతున్నారు. ఒక్కొక్క ఆసుపత్రికి ఒక్క మంత్రి, ఎమ్మెల్యేనో యజమానులు కావడంతో ధనార్జన లక్ష్యంగా వైద్యం వ్యాపారంగా మారిందన్న విమర్శలు ఉన్నాయి.

### గ్రామీణ ప్రజల ఆవేదన..

ప్రభుత్వ వైద్య సేవలు గ్రామ స్థాయిలో పటిష్టంగా లేకపోవడం, డాక్టర్ల కొరత, ఆసుపత్రుల దూరం, వైద్య పరీక్షలు చేయడంలో నిర్లక్ష్యం, 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండకపోవడం, అయితే పరీక్షలకు సరిపడా యంత్రాలు సమకూర్చకపోవడంతో ఇవన్నీ ఆర్ఎంపీల అక్రమాలకు ఊతమిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే గ్రామాలలో ప్రజలకు చైతన్యం రావడంతో గ్రామీణ ప్రజలు ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు,మా ప్రాణాలపై సంపాదన చేసుకుంటున్న ఈ అక్రమ వైద్య వ్యవస్థకు ఎప్పుడు ముగింపు పలుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

### తక్షణ చర్యలు అవసరం..

నిపుణుల అభిప్రాయం ప్రకారం అక్రమ ఆర్ఎంపీలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. రిఫరల్ కమిషన్ వ్యవస్థపై స్పెషల్ విచారణ చేపట్టి ఇందుకు బాధ్యులైన డాక్టర్లపై వెంటనే కేసులు నమోదు చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసి 24 గంటలు డాక్టర్లు ల్యాబ్ సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలి.ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు అమలు చేయాల్సిన అవసరం చాలా ఉంది.

### ప్రజారోగ్యంనికి తీవ్ర ముప్పు..

గ్రామీణ వైద్యుల పేరుతో సాగుతున్న ఈ అక్రమ వ్యాపారం, ప్రజారోగ్యాన్ని మాత్రమే కాదు, సమాజాన్ని కూడా దెబ్బతీస్తోంది. కొందరి అవినీతిపరుల సంపద వెనుక వేలాది కుటుంబాల కన్నీళ్లు దాగి ఉన్నాయనే వాస్తవాన్ని మంత్రులు, ముఖ్యమంత్రి, ప్రభుత్వం గుర్తించి, తక్షణమే కఠిన చర్యలు చేపట్టకపోతే గ్రామీణ, నగర్ ప్రజలు ఈ వైద్య మాఫియాకి బలవుతూనే ఉంటారు. దీనిపై ఆరోగ్య శాఖ మంత్రి, ముఖ్యమంత్రి ఏలాంటి చర్యలు తీసుకుంటారో.

# గ్రామీణ ప్రతిభకు గ్లోబల్ వేదిక

## సీఎం కప్ 2025 ప్రారంభం, 46 క్రీడాంశాల్లో పోరు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర క్రీడా రంగంలో నూతన శకాన్ని ఆవిష్కరిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన 'ప్రజాపాలన -- ప్రగతి బాట' కార్యక్రమంలో 'ముఖ్యమంత్రి కప్ 2025' రెండో దశను ఘనంగా ప్రారంభించారు. 'గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు -- ఛాంపియన్ల తయారీ' అనే నినాదంతో రూపొందించిన ఈ క్రీడల లోగో, బ్రోచర్, క్రీడా దుస్తులను ఆయన ఆవిష్కరించారు. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన క్రీడా విజన్ లో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.

### ఐదు అంచెల క్రీడా సంబరం..

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు ఈ పోటీలను ఐదు స్థాయిలలో ప్రభుత్వం నిర్వహిస్తోంది. మొత్తం 46 రకాల క్రీడాంశాలలో ఈ పోటీలు జరగనున్నాయి. షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి.

- **పంచాయతీ స్థాయి: జనవరి 17 నుండి 22 వరకు.**
- **మండల మరియు మున్సిపల్ స్థాయి: జనవరి 28 నుండి 31 వరకు.**
- **నియోజకవర్గ స్థాయి: ఫిబ్రవరి 3 నుండి 5 వరకు.**
- **జిల్లా స్థాయి: ఫిబ్రవరి 9 నుండి 12 వరకు.**
- **రాష్ట్ర స్థాయి: ఫిబ్రవరి 20 నుండి 23 వరకు.**

### సాంకేతికతతో పారదర్శకత..


ఈ ఏడాది ముఖ్యమంత్రి కప్ పోటీలలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ప్రతి క్రీడాకారుడికి ప్రత్యేక డిజిటల్ గుర్తింపు కార్డులను కేటాయించారు. కృత్రిమ మేధ సాయంతో క్రీడాకారుల ప్రదర్శనను పర్యవేక్షించడం, 'టి-గేమ్స్' యాప్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారం, క్రీడాకారుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయడం వంటి వినూత్న పద్ధతులను ప్రవేశపెట్టారు. దీనివల్ల పారదర్శకత పెరగడమే కాకుండా ప్రతిభ ఉన్న క్రీడాకారులను దీర్ఘకాలికంగా పర్యవేక్షించడానికి వీలవుతుంది.

### గ్రామీణ ప్రతిభకు ప్రపంచ వేదిక

తెలంగాణను క్రీడల హబ్‌గా మార్చాలనే సంకల్పంతో ప్రభుత్వం క్రీడా రంగానికి భారీ నిధులను కేటాయిస్తోంది. కేవలం క్రీడలే కాకుండా క్రీడా విజ్ఞానం, క్రీడా విద్య అండ్ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ అందించనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా క్రీడాకారులు, దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగపడనుంది. క్రీడాకారులకు పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించేలా జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ క్రీడల ద్వారా ఎంపికైన ఉత్తమ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'లో ఉన్నత స్థాయి శిక్షణ అందించనున్నారు.

# సంగారెడ్డి ప్రజలపై అలిగిన జగ్గారెడ్డి

## - జీవితంలో సంగారెడ్డిలో ఎమ్మెల్యేగా పోటీ చేయనని స్పష్టం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తన భుజంపై చేయి వేసి తనను గెలిపించాలని ఇక్కడి ప్రజలను కోరితే, వారు ఓడించారని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఇక తాను జీవితంలో సంగారెడ్డిలో ఎమ్మెల్యేగా పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నానని ఆయన స్పష్టం చేశారు. ఇళ్ళ స్థలం లేని పేదలతో సంగారెడ్డిలోని గంజి మైదానంలో టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, రాహుల్ గాంధీని ఇక్కడకు పిలిచి తాను అవమానించినట్లుగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తన కోసం రాహుల్ గాంధీ సంగారెడ్డికి వచ్చి గెలిపించాలని ప్రచారం చేశారని, కానీ ఫలితం మాత్రం తనకు అనుకూలంగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన జీవితంలో ఇది మరిచిపోలేని విషయమని ఆయన అన్నారు. తన ఓటమికి ఇక్కడి పేద ప్రజలు కాదని, మేధావులు, పెద్దలని విమర్శించారు. సంగారెడ్డిలో ఈసారి తన భార్య నిర్మల పోటీ చేసినా తాను ప్రచారానికి కూడా రానని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి ప్రచారం చేస్తానని, సంగారెడ్డిలో మాత్రం చేయబోనని అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588